Regd. No. H. 18. | విడిప్రతి 30 పైసలు | శుక్రవారం 21-1-72

**భూమి అమ్మకం**

నాయుడుపేట సమీపం స్వర్ణముఖి బ్రిడ్జికి ఆనుకొని ట్రంకురోడ్డుగోవుండే షుమారు 55 ఎకరముల మెట్టభూమి అమ్మబడును. వేరుశనగ బాగా పలింపుచున్నది. అన్నివసతులువున్నవి.

**సోమవరపు శ్రీనివాసులురెడ్డి**
మర్లపల్లి, అన్నమేడు P. O.
(via) Naidupet,
Nellore Dist.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 44 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 3

22-1-72 శనివారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
Guns of the
Magnificient Seven
సప్త తుపాకి యోధులు
మంచి యాక్షన్ చిత్రం (కలర్)

### అభ్యర్థుల ఎంపిక ప్రదేశ్ ఎలక్షన్ కమిటీలో ఏకగ్రీవ నిర్ణయంగాదు

# ఢిల్లీకిపోయేపేర్లు200కుమించుతాయి!

## తుదినిర్ణయం ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుడిదే కాబోతుంది!

మనరాజ్యాంగం ప్రకారం మన ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రజలు - గ్రామాల్లో పట్టణాల్లో వుంటున్న ప్రజలు పునాదులు. కాని కాంగ్రెసుకు సంబంధించినంత వరకు దాని పునాది ఢిల్లీలో, ప్రధాన మంత్రి నాయకత్వంలో వుంది. ఆమె ఒక్క గీటుతో ప్రదేశ కాంగ్రెసును, జిల్లా కాంగ్రెసు సంఘాలను పునర్ వ్యవస్థీకరించి వేశారు. నామినేషన్ పద్ధతిని కొత్త సంఘాలను సృష్టించారు.

కాంగ్రెసు సంస్థను సోషలిస్టు ఆశయాలకు కట్టుదిట్టమైన సాధనంగా మలచడానికే ఈ పునర్ వ్యవస్థీకరణని చెప్పారు. అంతేకాక మైనారిటీ వర్గాలు, స్త్రీలు, ఇతర సాంఘిక బడుగు వర్గాల వారికి ఇతోధికమైనస్థానం కాంగ్రెసులో కల్పించి, రాజకీయాధికారం కొందరు ధనిక స్వాములు, అగ్రకులాలనుండి, వారికి హస్తగతం చేసి, మన రాజకీయాల్లో మౌలికమైన మార్పును ప్రవేశపెట్టేటందుకు కూడా కాంగ్రెసు పునర్ వ్యవస్థీకరణ జరిగిందని చెప్పారు.

నిజమే; రాష్ట్రంలోని 21 జిల్లా సంఘాలను రెండునగర సంఘాలను అందలివ్యక్తులనుచూసినప్పుడు కొన్నిక్రొత్తముఖాలుకనిపిస్తున్నమాటనిజమే. ఈ 23మంది జిల్లా అధినేతల్లో ఒక్కహరిజనుడుకూడా లేకపోయినప్పటికీ, హరిజనులకుగిరిజనులకు, స్త్రీలకు, వెనుకబడిన తరగతులకు, మైనారిటీ వర్గాలకు పూర్వంకంటే హెచ్చుప్రాతినిధ్యం ఈ సంఘాల్లో వుంది. తెలంగాణాలోని కొన్ని జిల్లా సంఘాల్లో ఈ వర్గాల ప్రాతినిధ్యం చాలా తక్కువగావుంది. ఈ లోటును తొలగిస్తామని ప్రదేశకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ప్రకటించారు కూడా.

ఈ సంఘాలను ముఖ్యమంత్రి నరసింహారావుగారు, ఇస్మాయిల్ కలిసి నిర్మాణం చేశారు. ఈ పనినంతా రెండు మూడు రోజుల్లో పూర్తిచేశారంటే వారికి ఆయాజిల్లా నాయకులనుంచి పూర్తి సహకారం లభించిందన్నమాట లేదా జిల్లా నాయకులతో ఈ రాష్ట్ర నాయకులిద్దరు సహకరించారన్నమాట. పరిస్థితిని పరిశీలిస్తే రెండవ విషయమే నిజానికి దగ్గరలో వుందని చెప్పవలసి వుంటుంది. వారు అవలంబించిన పద్ధతి ఒక్కటే. ప్రతిజిల్లాలోని ప్రముఖ నాయకులను పిలిచి, మీరు కలిసి ఒక పట్టికను తయారుచేసి ఇవ్వమన్నారు. అలా చేయలేనప్పుడు వేర్వేరు పట్టికలను ఇవ్వమన్నారు. చాలా జిల్లాల విషయంలో వేర్వేరు పట్టికలే వచ్చాయి. వీటిని రాష్ట్ర నాయకులు సమన్వయం చేయబూనారు. అది సాధ్యం కానప్పుడు అన్ని పట్టికలను కలిపి, సంఘాలను వేశారు. అందుకే కొన్ని జిల్లాల్లో సంఘసభ్యుల సంఖ్య బాగా పెరిగిపోయింది. హైదరాబాదు నగరసంఘం సభ్యుల సంఖ్య 93. తెలంగాణాలో మాజీ తె. ప్ర. సమితి నాయకుడు డాక్టర్ చెన్నారెడ్డి ఇచ్చిన పట్టికను తు. చ. తప్పకుండా ఆమోదించారు. ఆయనకు వ్యతిరేకులైన వారి పట్టికలనూ ఆమోదించారు. ముఖ్యమంత్రిగారి పట్టికలను చేర్చారు. హైదరాబాదు-సికింద్రాబాదుల్లో మాజీవేర్పాటువాదు,

**మా హైదరాబాదు విలేఖరి**

మాజీ సమైక్యరాష్ట్రవాదులు, ఎటుకానివారు ఇలా మూడురకాలవారికి ప్రాతినిధ్యం ఇవ్వవలసివచ్చి, మొత్తం సంఘం సంఖ్య 93 కి పెరిగిపోయింది. ఐనా ఏకగ్రీవంగా జరిగింది కనుక హర్షించదగినదేనని నాయకులు చెప్పారు.

—కొరవ 6 పేజీలో

ఫోన్: 270

# నెల్లూరు ఫైనాన్స్ కార్పొరేషన్

తమ కార్యాలయమును కస్తూరిదేవినగర్ నుండి

## అరబిందోనగర్ (జిల్లాకోర్టు ఎదురు) కు

## 1-2-1972 నుండి మార్చుచున్నారు

ఖాతాదారులు గమనించ ప్రార్థన.

పదిహేనేళ్లుగా రవాణా యజమానులకు సేవజేస్తున్న వీరు
ఇకముందుకూడా ఖాతాదారులు తమ ఆదరాభిమానాలను
అందివ్వగలరని ఆకాంక్షించుచున్నారు.



పుణ్యాత్మురాలైన నా భర్తగారు
**జనపాల సుబ్బరామయ్య**
14-1-72 తేది శుక్రవారం మధ్యాహ్నం గం. 3-40 లకు స్వర్గస్థులైనారు. పెద్ద కార్యము 26-1-72 బుధవారం గూడూరులో నా స్వగృహమందు జరుగును. బంధుమిత్రులందరు గమనింపప్రార్థన.

ఇట్లు,
**జనపాల కృష్ణవేణమ్మ.**

## అలోపతి ట్రెయినింగ్

అలోపతి మెడికల్ ట్రెయినింగు 3-వ బ్యాచ్ ప్రారంభించబడినది. చేరదలచిన వారు ఈ క్రింది అడ్రసుతో సంప్రదించ కోరుచున్నాము.

**డా॥ ఎస్. బాబూరావు,**
రంగనాయకుల పేట,
నెల్లూరు

## ఆయిల్ ఇంజను

మంచి కండిషనులో వున్న 5 H. P. ఇంగ్లీషు పెట్టరు ఇంజను అమ్మబడును.

**కె. పేరారెడ్డి,**
C/o కె. వి. ఆర్. బ్రదర్సు
పొగతోట - నెల్లూరు.

# 6% REDUCTION
ON
**WOOLEN SWEATERS & MUFFLARS**

From:
**22-1-72**

**CITY DRESS HOME,**
**TRUNK ROAD, NELLORE.**
Phone: 444



# జమీన్ రైతు

శ్రీ విరోధికృతు మాఘ శుద్ధ పంచమి శుక్రవారం 21-1-1972


## కొత్తేమీలేదు!

ఎలక్షన్ తంతు ప్రారంభమైంది. అభ్యర్థుల సెలక్షన్లు జరుగుతున్నాయి. ఎన్నికల ప్రణాళికలు ప్రకటించబడుతున్నాయి. బహుశా ఇంకో వారం పది రోజుల్లో అభ్యర్థులు వ్యవహారాల్లో మునిగి తేలుతుంటారు. ఈ సారి ఎలక్షన్ స్తబ్దుగావుంది. హోమాహోమీగా వుండే సంచలనంలేదు. కారణం ప్రతిపక్షాలు కీణ్యపాని సరిగానడవలేని స్థితిలో వుండడమే. కొత్త కాంగ్రెస్ ఒక్కటే హుషారుగావుంది, వుత్సాహంగా వుంది, ఎలక్షన్ ఏర్పాట్లలో ముందు మిగిలింది. అది సహజం. పార్లమెంటు మధ్యంతర ఎన్నికలు ఆ పార్టీకి వూహించని బలాన్ని చేకూర్చిపెట్టాయి. బాంగ్లా అవతరణ—పాకిస్థాన్ అపజయము దానికి మితిమీరిన పరపతిని కల్గించాయి. ఇందిరాగాంధీ సరసన, ఆమె కాంగ్రెస్ సంస్థ సరసన నిలబడ గలిగే తాహతు ఏ నాయకుడికీ, ఏ పార్టీకి లేకుండా పోయింది. ఒక విధంగా ఇది ఒకపార్టీ ఎన్నికగా వున్నా ఆశ్చర్యంలేదు.

కొత్తకాంగ్రెసును ఇప్పుడు కొత్తకాంగ్రెస్ అనలేము. అదీ పాతదే అయిపోయింది. మధ్యంతర ఎన్నికల తర్వాత పాత కాంగ్రెస్‌లోవున్న వారందరూ దాదాపు కొత్తకాంగ్రెస్‌లో చేరిపోయారు. అంతే పాతకొత్తలు మళ్ళీ ఒకటైపోయాయి. కాంగ్రెస్ చీలకముందు ఏ పరిస్థితి వుండినదో ఈ నాడు అదే పరిస్థితి అని చెప్పాలి. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు పాత కాంగ్రెస్ వాసనకూడా లేదు. అందువల్ల కొత్తకాంగ్రెస్ తన కొత్తదనాన్నిగూర్చి ఒక చెప్పుకొనే వీలు లేదు. సుస్థిర ప్రభుత్వాలను కొత్తకాంగ్రెస్ తప్ప ఇంకే పార్టీ ఏర్పాటు చేయలేదని ఆ పార్టీ ఎన్నికల ప్రణాళికలో మొదటి వాక్యం. ఇదే అసలు చాల పాతమాట. కాంగ్రెస్ ప్రతి ఎన్నికలో ఈ వాదంతోనే ఓటర్ల ముందు నిలబడుతున్నది. ఇప్పుడూ ఆ మాటనే వల్లిస్తున్నది. మాట పాతది కావచ్చుకాని, ఈనాడు పరిస్థితి మాత్రం అంతే; అందువల్లనే దాన్ని వాస్తవంతో కూడిన మాట అనవలసివుంది.

అభ్యర్థుల నిర్ణయంలో కొత్తదన మేమీలేదు. పాత విధానాలే, పాత పద్ధతులే. ముఠా తత్వంతోనే అభ్యర్థుల సూచన జరిగింది. పైన ఎట్లా జరుగుతుందో ఏమోకాని, జిల్లా స్థాయిలో మాత్రం ముఠాల పంపకంగానే వుండినది. హైదరాబాదు, ఢిల్లీల్లో అందుకు భిన్నంగా వుండగలదని మేము ఆశించలేక పోతున్నాము, వూహించలేక పోతున్నాము. కుల మత తత్వాల నిర్మూలన అనేది కాంగ్రెస్ వాళ్ళకు తారక మంత్రంగా వుంటున్నది. కాని అభ్యర్థిత్వాలకు దరఖాస్తు పెట్టడంలోను, అభ్యర్థిత్వ అర్హతలకు కులమే ప్రాతిపదిక అవుతున్నది, అదే ప్రాధాన్యం వహిస్తున్నది. కులాలు మరచిపోయిన వారికి కూడా కులాలు జ్ఞాపకం చేయడం జరుగుతున్నది. సోషలిజం అనేది ప్రతి కాంగ్రెస్ వాడికి వూతపదమై పోయింది. పూర్వం గాంధీజీ పేరు చెప్పకాని మాట్లాడేవారు కాదు; ఇప్పుడు గాంధీజీ పేరు బదులు సోషలిజం నినాదం వాడుతున్నారు. ప్రదేశ్ ఎలక్షన్ కమిటీలు కాని, జిల్లా అడ్‌హాక్ కమిటీలు కాని-ఏది చూచినా సోషలిజం నినాదం వొట్టి బూటకమని, కేవలం ఓటు వేటకు వుపయోగింపబడుతున్న ఒక సాధనమని తేటతెల్లమవుతుంది. రేపు అభ్యర్థుల జాబితా చూచినా ఈ అభిప్రాయాన్ని మార్చుకోవలసిన అవసరముంటుందని మేమనుకోవడం లేదు. వెనుకబడిన వర్గాలు, బలహీన కులాలు, యువకులు గిరిజనుల అధిక్యత వాగ్దానాలు ఎంతవరకు నెరవేరుతాయో మాకు అనుమానమే.

కొత్తకాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో భూ, పట్టణ ఆస్తుల పరిమితులు ప్రాధాన్యం వహిస్తున్నాయి. సామాన్య ప్రజల వుద్ధరణకు దశసూత్ర కార్యక్రమం ఒకటి ప్రతిపాదితమైంది. ఈ ఆశయాలు, కార్యక్రమాలలో కొత్తదనమేమీలేదు; కాంగ్రెస్ ఒకటిగా వున్నప్పుడుకూడా ప్రకటింపబడుతుండిన కార్యక్రమాలే ఇవి. కాని అప్పటికి ఇప్పటికి తేడావుంది. కాంగ్రెస్ నాయకుల మాటలు, కాంగ్రెస్ సంస్థ వాగ్దానాలు నీటి మూటలుగా వుండేవి. ప్రధాని ఇందిరాగాంధీ నాయకత్వంలో ఆ పరిస్థితి మారింది; చెప్పింది చేస్తుందని, చేయగలదని రుజువయింది. రాజ్యాంగ సవరణలకు సంబంధించేకాదు; ముఖ్యంగా మొన్నటి పాకిస్థాన్ యుద్ధంలో ఆమె చూపిన దృఢచిత్తం, నేర్పు అనుపమానమైనవిగారుజువయింది కార్యశూరురాలనే నమ్మకం కలిగింది. అందువల్ల కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను చెత్తక్రింద జమకట్టలేము; దానికి కొంత విలువివ్వక తప్పదు, దానిమీద కొంత విశ్వాసం వుంచక తప్పదు. పైగా కాంగ్రెస్ ప్రణాళిక కొత్తగ ఏమీ నివ్వలు కక్కడంలేదు. ఇదొక సుగుణం. కాంగ్రెసులో కొత్తదనం లేకపోయినా, దాని నాయకత్వంలో కొత్తదనముంది. రేపు కాంగ్రెస్‌కు ప్రజలు ఓటువేస్తే ఆ కొత్తదనానికే ఓటు చేస్తారు!

—

# భట్టుమూర్తి ధారాశుద్ధిలో ప్రధానధర్మమైన లయ అనితరసాధ్యం!

## —శ్రీ పుట్టపర్తి ప్రశంస

వర్తమాన సమాజం మహోత్సవుల జయంతులు చేసిజరుపుతున్న సాహిత్య కార్యక్రమాల్లో యీ యేడు క్రొత్తగా 'రామరాజభూషణ కవి జయంతి' జరిగింది. మైకా ప్రముఖుడు సాహిత్యాభిమాని శ్రీ గోగినేని వెంకటేశ్వరరావు యీ కార్యక్రమానికి ఆర్థిక వసతికల్పించి, ఒక కవి పండితుని మాటవరహాలతో సన్మానించారు. ప్రథమ సభ 17 తేది టౌన్ హాల్లో జిల్లా కలెక్టరు పి. వి. శ్రీ కె. వెంకట శివయ్య అధ్యక్షతన జరిగింది. సరస్వతి పుత్ర శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు భట్టుమూర్తి, కవితావైభవము గూర్చి అనర్గళంగా వుపన్యసించి, సన్మానం స్వీకరించారు. శ్రీ వెంకటేశ్వర రావు సభకు రాలేక పోయినందు వల్ల, వర్తమాన సమాజాధ్యక్షుడు శ్రీ ఆరెల్ రెడ్డి సన్మానమందించారు. శ్రీ మరుపూరు కోదండ రామిరెడ్డి అతిథులను సభకు పరిచయం చేయడంలో అగ్రతాంబూలకర్తలైనారు.

సభాధ్యక్షుడు శ్రీ వెంకటశివయ్య రామరాజ భూషణుని కవితా శిల్పం, శ్లేష, సంగీత రహస్యాలను గూర్చి సోదాహరణంగా సుదీర్ఘంగా వివరించారు. 'భట్టుమూర్తి ధీగమహిత పండితుడు; చతుర్విధ కవితా సంపన్నుడు. అతనికి తెలియని వస్తువంటూ లేదు. అంతవరకు ప్రబంధములు కావ్యరీతి నడుస్తుండగా, భట్టుమూర్తి 'వసు చరిత్రము' నాటకీయ శైలిలో నడిపినాడు అయన మహావ్యుత్పన్నుడు గనుక తన పాండిత్య బలం చేత అనన్యసామాన్యంగా శ్లేషను ప్రదర్శించాడు. మొదటి పద్యం 'శ్రీ భూపుత్రివివాహో' లో నాంది ప్రస్తావన చేసి, నాటక సంప్రదాయాన్ననుసరించాడు. పాత్రల ప్రవేశం అర్థరహితంగా, ఎప్పుడు బడితే అప్పుడు చేయక పోవడం ఆయన ప్రత్యేకత. నర్మసచివుడు, వసురాజు పాత్రల ప్రవేశాల్లో ఒక్కొక్క సంఘటనను జొప్పించి, నాటకీయం చేస్తాడు. తాను 'సంగీత కళారహస్యనిధి'నని చెప్పుకొన్నాడు; ఆ మాటను అణువణువునా నిరూపించు కొన్నాడు. 'అకుటిల సామ్యమాన నిలయ స్ఫురణంబును' అనే పద్యంలో 'ని' లయ మీద శ్లేష సాధించి మనోజ్ఞంగా వ్రాసాడు. శ్లేషలో భట్టుమూర్తిని మించిన కవులు తెలుగులోను, సంస్కృతంలోను లేరు. అన్ని పద్యాలలోనూ శ్లేష, సంగీతం మిళితం చేశాడు. 'అమందాకిని వాహిన్యాం' అనే పద్యం లో 'మందాకిని' అనగా వియద్గంగ అని, ముసలిది అని రెండు అర్థాలు శ్లేషించాడు. ఆర్యల్గ అనడంలో-ఆర్యుటంటేపార్వతిఅని, 16ఏళ్ళబాలికఅని రెండు భావాలను చూపాడు. శివుడు నెత్తిమీద యెక్కించుకొన్నప్పుడు 'మందాకిని' అంటాడు. క్రిందికి వచ్చినప్పుడు 'గంగయమున్ మొరయు' అంటాడు.

భట్టుమూర్తి కవితాశిల్పం అనితరవైదగ్ధ్యమే. ప్రతిపద్యంలోను క్రొత్తవిషయం, మనోజ్ఞత వుండి తీరుతుంది. సీసపద్యం శ్రీనాథునికి సీసపోసి నట్లుగా- మిన్న గతులనడవగా దో, అన్ని విధాల నడిపించాడు భట్టుమూర్తి కవితావాటికి అర్థాలంకారములు అలపించి, శబ్దాలంకారముల తాళం వేసినాడన వచ్చు" అన్నారు వెంకటశివయ్యగారు. భట్టుమూర్తి కవిత్వంలోని ప్రతిభనంతా వాలగ అంశాలుగా విభజించి, చక్కగా వివరించారు. 'అకుటిల సామ్యమాన' అనే పద్యంలో వెంకటశివయ్యగారు చూపించిన సంగీత రహస్యాలు సదస్యులనానంద పరచాయి.

> **నెల్లూరులో**
> **రామరాజభూషణ**
> **జయంతి**

తర్వాత పుట్టపర్తి వారు శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. ఆయన వుపన్యసించినంతసేపూ ప్రేక్షకులు ఆనందంలో తలమునకలైనారు. శ్రోతలను సులభంగా వశపర్చుకొనే 'ఉపన్యాస మాంత్రికుడా' అనిపించవేసారు.

"భట్టుమూర్తి, రామరాజ భూషణుడు అనేవి రెండు నిజమైన పేర్లుకావు. రామరాయల ఆస్థానంలో భట్టుమూర్తి వుండడం వల్ల అతడు సంపాదించుకొన్న బిరుదు రామరాజభూషణుడు. భట్టుమూర్తి కూడా పూర్తి పేరుకాదు. భట్టు జాతి వాచకం. మూర్తి అనేది నామైక దేశము. ఆయన అసలు పేరు మనకు తెలియదు. అతని సాహిత్యక్షేత్రములు మూడు. పులివెందల తాలూకా కనుమాదులో బిడిది పెట్టుకొని వుండేవాడు. పెమ్మసానిరాజు గండికోట ప్రభువులు. భట్టుమూర్తి కాలక్రమేణా గండికోట చేరి రామలింగరాజు చెలికత్తె, ఆయన ఆశ్రయంలో విజయ నగరంచేరి వుంటాడు. భట్టుమూర్తి శాక్తేయుడు. 1565 లో తళ్ళికోట యుద్ధంలో రామరాయలు పరాజితుడు కాగా, తిరుమల రాయలతో పెనగొండకు వచ్చి, తన చివరి రోజుల్లో 'వసుచరిత్ర'ను తిరుమలరాయలకే అంకితమొసర్చియుంటాడు. గండికోట, హంపి, పెనగొండ ఆయన సాహిత్యక్షేత్రాలు.

భట్టుమూర్తి ప్రధానధర్మం వాగ్వైచిత్రి అందుకు ముగ్ధులై వసుచరిత్రను సంస్కృతంలోకి కొందరు అనువదించారు. తెలుగు నుండి సంస్కృతంలోకి వెళ్ళిన ఒకే ఒక గ్రంథమిది. వసుచరిత్ర ఆంధ్ర సాహిత్యంలో మహోత్కృష్టమైన కావ్యం.

ఆ కాలంలో సంగీతానికి, సాహిత్యానికి ఈ నాడు వున్నంత ద్వేషం లేదు. భట్టుమూర్తి సంగీత కళలోని మర్మములన్నిటిని యెరిగినవాడు; వీణకు స్వరమెట్లు ఏర్పరచి, ఈ నాటి స్వరూపమిచ్చినవాడు.

భట్టుమూర్తి ప్రత్యేకత-ధారాశుద్ధి. ఒకటే తాళానికి చెందిన గణములే వాడాపోతాడు. 'మోహావవేశ వహా ముద్రితమునైన' అన్న పద్యంలో ఒక లయ వుంది. అందుకు కారణం - గణములన్ని అధికంగా నలములు. దీనివల్ల పద్యం పఠనంలో

—కొరవ 10వ పేజీలో

# జనవాణి

## తిక్కన స్మారకం—కొన్ని సూచనలు

లక్షరూపాయలతో నెల్లూర్లో 'తిక్కన స్మారకం' నెలకొల్పాలని ప్రభుత్వం సంకల్పించిందని 'మాటకచేరి'లో వ్రాశారు. ఆ లక్ష రూపాయలు బ్యాంకులో వేసి, దానిపై వచ్చే వడ్డీతో ప్రతిసంవత్సరం ఒక కవి పండితుని రు 1116 లతో సన్మానించడం సముచితం. లేక తిక్కన స్మృత్యంకమైన ఒక భవనం కట్టించి, సభలు జరుపవచ్చు. ఇదిగాక, నెల్లూర్లో యేదైనా ఒక వీధికిగాని, పేటకుగాని తిక్కన పేరుపెట్టడం బాగుంటుంది. క్రొత్తగా నిర్మితమౌతున్న కాలనీల్లో ఒకదానికి 'తిక్కనకాలనీ' అని పెట్టవచ్చు. చేయదలచుకొంటే యెన్నైనా వున్నాయి.

మద్రాసు —అనామధేయుడు

* * *

తిక్కన స్మారకంగా నెల్లూర్లో మంచి కూడలిలో ఆధునిక పద్ధతుల్లో ఒక విశాల భవనాన్ని నిర్మించి, ప్రస్తుతం వర్ధమాన సమాజాధ్వర్యంలో వున్న తిక్కన గ్రంథాలయాన్ని అందులో యేర్పరచవచ్చు లేక లక్ష రూపాయలను శాశ్వత నిధిగా బ్యాంకులోవేసి, దానివడ్డీ తిక్కన గ్రంథాలయ నిర్వహణకు వుపయోగించవచ్చు. ఆ గ్రంథాలయం యాజమాన్యాన ప్రతి సంవత్సరం తిక్కన పద్యాలు కొన్నింటిని అర్థయుక్తంగా, గర్దుష్టంగా చెప్పడంలో పోటీలుపెట్టి గెలిచినవారికి బహుమతులివ్వవచ్చు. అసలు లక్ష రూపాయలు యివ్వదమంటూ జరిగితే నెల్లూరులో తిక్కన

—కొరవ 10వ పేజీలో

# ఆదర్శప్రాయుడు ముజిబ్

## ఇటువంటి నాయకులెందరున్నారు?



Plain living and high thinking ఉత్తమమని అంటారు. అవును, సాదాజీవనం, గొప్పయోచన–ఇంతకంటె కావలసినదేమున్నది? కానీ, అది కాలం, అవకాశం అందనే పరిస్థితి కారు మారిపోతుంది. త్యాగధనులైన మన జాతిపితామహుడు నాయకుడై గాంధీజీ బోధించిన సాదాజీవనం సంగతి విస్మరించినారు ఐతే వారు దేశాన్ని కొల్లగొట్టలేదు. కానీ, వీ బోధలు తాము చేసినారో-సాదా జీవనం విషయమై-వాటినిమాత్రం వారు తుంగలో తొక్కినారు. ఆ తర్వాత వచ్చినవారు త్యాగధనులుకారు, మానధనులు కారు గనక వారిని గురించి వ్యాఖ్యానించడం అప్రస్తుతం. ఆ బాపతువారిని అధికారానికీ, తత్సంబంధమైన అవకాశాలకీ దూరంగా మనం వుంచగలిగితే ధన్యులం, లేదా తత్కాలంగా ఈ వైపరీత్యాన్ని భరించక తప్పదు.

అందువలన, పదిమాసాల ఘోరమైన బందిఖానాలోనుంచి విడుదలై, తన దేశానికి ఆకస్మికంగా అధినేతృత్వం వహించే సమయంలో, స్వ-రాజ్యంలోని అధికారాలన్నింటిలోకీ పెద్దదైన పదవిని అధిష్ఠించగానే వంగబంధు షేక్ ముజీబుర్ రహమాన్ ఏం చేస్తాడు అని కనిపెట్టి చూస్తూ వున్నాడీ రచయిత. అధ్యక్ష భవనంలోకి వెళ్ళకుండా తన సొంత ఇంటినే మరమ్మత్ చేయించుకుని అందులోనే షే. ము. రహమాన్ వుండిపోయినాడు! ఆనందబాష్పములు రాలినవి. మన హృదయ క్షేత్రంలో జయము, జయము, జయము అని మరోసారి చాటెను.

ఆ తర్వాత, వంగబంధువు ప్రజలకు సంబంధించిన పరిపాలన చేసే బృందాలకు

### లోకవృత్తం

ఏమని చెబుతాడోనని ఈ రచయిత ఆలోచిస్తున్నాడు. పరిపాలన జరగవలసిన అంశాలపై నీతి సూత్రాలను వల్లించలేదు; సర్వసాధారణంగా ప్రజలు పడేబాధను గ్రహించి "లంచాలు తీసుకోవద్దు నాయనలారా! ఆమాత్రం ఉపకారం చేయండి. లేనిచో ఖబడ్దార్!"

నాయకులకు ప్రజలు బ్రహ్మరథం పట్టడం సహజం. అప్పుడు ప్రజలు తమపై వర్షించిన ఆదరాభిమానాలను కొనియాడడం నాయకులకలవాటు. ఐతే ఈ నాయకుడు (షే. ము. రహమాన్) ఏం చేశాడు? తాను ప్రజలలో ఏకమైనాడు. "నా సోదర సోదరులు మీరంతా, ఒక సోదరుడిగా మీతో ముచ్చటిస్తున్నాను, నాయకుడుగా కాదు!" అన్నాడు.

ఈ మచ్చుతునకలు చాలును, ఈ నాయకుని స్వభావ, ప్రభావాలను తెలియ చేయడానికి!

ప్రపంచంలో పీడితులై, దరిద్రులైవున్న ప్రజలకందరికీ ఇటువంటివాడే ఆదర్శప్రాయుడు నాయకుడుగా! సంశయం లేదు. ఇటువంటి నాయకులెందరున్నారీ భువిలో? వేళ్ళమీద లెక్కపెట్టవచ్చును. అట్టి నాయకుడు మన పొరుగునవున్న కొత్తరాజ్యానికి దర్శకుడు కావడం మన సౌభాగ్యం.

. . .

అప్పుడే రాజ్యాంగ సౌధాన్ని, ప్లానింగ్ యంత్రాంగాన్ని సిద్ధంచేసి తన పవిత్రమైన బంగారు భూమిని యూరప్‌లోని స్విస్ సీమగా తయారుచేయడానికి వంగబంధువు పూనుకుంటున్నాడు. శుభమస్తు!

స్విసుసీమ (స్విట్జర్లాండ్) కాకపోతే స్కాండినేవియా సీమలలోని రాజామినహా మిగిలిన విశిష్టమైన రాజ్యపద్ధతినైనా అనుసరించవచ్చును. గొప్ప, గొప్ప రాజ్యాలపేర్లే మనకు స్మరణకు వస్తూవుంటే; వాటిగొడవలే చర్చిస్తూ వుంటాము; కాని, వాస్తవంగా ఈ యుగధర్మాలైన సోషలిజమును, ప్రజాస్వామ్యాన్ని చక్కగా మిళితంచేసిన రాజ్య-సామాజిక పద్ధతి స్కాండినేవియా సీమలైన డెన్మార్క్, స్వీడెన్, నార్వేదేశాలలో వున్నది. రాజుమినహా అని ఎందుకన్నామంటే, ఆ దేశాలలో మిగిలిపోయిన రాజును జనగణతంత్రంలో కల్పిచేశారు. మనకు రాజనేవాడు మిగలలేదుగనక ఆ శ్రమ మనకు మిగిలిపోయింది. రాజు మినహా మిగిలినదంతా అనుసరణీయం, ప్రశస్తం.

తృతీయ ప్రపంచంలోని దేశాలకు నూతన ఆదర్శాన్ని నెలకొల్పేటందుకు బాంగ్లాదేశ్ ప్రవర్తించేదానికి వీలు కలిగింది. భారతదేశం స్వరాజ్యం సంపాదించుకున్న సమయంకంటె, అభివృద్ధికి అనేక విధాల అనుకూలమైన సమయం బాంగ్లాదేశ్ చేజిక్కినది. ఇది సద్వినియోగమే అవుతుందని ఆశింతాం.

. . .

అధ్యక్షుడైన షేక్ ముజీబుర్ రహమాన్ ఆ అవతారం దాలించి అతిశీఘ్రంగా మరొక అవతారం దాల్చినాడు–ప్రధానమంత్రిగా మారినాడు. ఈమార్పు కూడా అందర్నీ ముగ్ధులను చేసింది.

పై పదవిలో గౌరవాలు అపరిమితం. కార్యభారుడు గనక షే. ము. రహమాన్ రెండవపదవికే దిగివచ్చినాడు. అధికారదాహంతో ఆయన ఆపని చేయలేదు.

ఇరవైయవ శతాబ్దంలో మనలను అద్భుతంగా ఆకర్షించిన రూజ్‌వెల్ట్–కెనడీలు, మార్టిన్‌లూథర్‌కింగ్ ఇత్యాదుల కోవకు చెందిన షేక్ ముజీబుర్ రహమాన్ చరిత్ర మన చరిత్రతో ముడిపడడం మనభాగ్యం.

. . .

మనం సంపూర్ణంగా తోడ్పడి నెగ్గించిన బాంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని తూర్పు జర్మనీ (కమ్యూనిస్ట్) గుర్తించగానే, మనం ఉత్తరవియత్నాం (కమ్యూనిస్ట్) రాజ్యంతో సంబంధాన్ని పెంచినాము. ఇందులో దోషమేమున్నది? పైగా చైనాకు మన దృక్పథాన్ని మరింత స్పష్టంగా వెల్లడిచేయ దలచినాము. మనం సాయపడే బాంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని, చైనా సాయపడే ఉత్తరవియత్నామును మనం గుర్తించినాము గనక ఇప్పటికైనా మావో చైనా వాస్తవ ప్రపంచంలోకి వస్తుందేమో చూతాం.

మన గొడవ ఇట్లావుంటే, మధ్యలో దక్షిణవియత్నాం వారికి మనపై క్రోధం కలిగింది. తమ శత్రురాజ్యాన్ని మనం గుర్తించడమా?– ఐతే భారతీయులు, భిక్షాధికార్లు గానీ లక్షాధికార్లు గానీ డేరా మొత్తండి, పొండి ఆ ఉత్తరాదికే!– అని ఆ దాక్షిణాత్యులు గడబిడ చేశారు. ఈ హడావిడి సంభవమని మనవారు కలలోనైనా ఊహించలేదనుకుంటాము. తెల్లనివన్నీ పాలు, నల్లనివన్నీ నీళ్లు – అనేగదా మనవారి ఆలోచన ఎప్పటికీ!

---

# వృథాచర్చలలో పడిపోతున్న ప్రజలు

బీహార్ వచ్చింది, ఉత్తరప్రదేశ్ రాదు, ప. బెంగాల్ వస్తుంది రాబోవు రాష్ట్రశాసనసభల ఎన్నికలలోకి! ఎందుకు రావడం, ఎందుకు రాకపోవడం? కొలతబద్దలేమిటి? ఏవో వున్నవిగాని మన మెరుగము.

మహారాష్ట్రంలో జరిగే మార్పుల అంతర్యం కొంతవరకు తెలుస్తున్నది. అక్కడఅభిప్రాయాలకుసంబంధించినసంఘర్షణలు, వ్యక్తి పుష్టివిగ్రహాలకు సంబంధించిన గొడవలు వచ్చి రాష్ట్ర కాంగ్రెస్‌లో, సోషలిస్టు ఫోరంలో రెండు పాయలు వచ్చి ఏదో విధాన ఏకమైపోతున్నవి.

ఆంధ్రప్రదేశ్‌లో అన్నివర్గములవారికీ, స్వాతంత్ర్య యోధులకు ప్రాతినిధ్యం ఇచ్చేటట్లు నిర్మాణం చేయవలెనన్న ఇస్మాయిల్ సంకల్పం ఎంతవరకు నెరవేరుతుందో అంతవరకు శుభం.

ఐతే ఈ మార్పులన్నీ ఆ పార్టీకి నియంతగా అందరూ-ఆ పార్టీలో వారంతా-సంతోషంతో అంగీకరించిన వ్యక్తి దేశంలో చేయదలచిన మార్పులకు అనుగుణంగా వుంటే సరిపోతుంది.

ఎన్నికలు గెల్చిన తర్వాత ఆ పార్టీ ఒక రూపంలో వుండకపోతే, ఓడిపోయిన ఇతర పార్టీల హేళనకు గురిఅవుతూ వుండవలెను. అందువలన ఆపార్టీ అడ్‌హాక్ సభ్యులను, అభ్యర్థులను ఎంపిక చేయడంలో మాత్రమేకాక అసలు ఆ పార్టీ సంకల్పాన్ని, కార్యక్రమాన్ని ప్రజలలో ప్రచారించి, దాని కనుగుణంగా ప్రజలను సంఘటితం చేయవలసిన కార్యకర్తలను ఎంపిక చేయవలసివున్నది.

ఎంపిక చేసే వ్యక్తి ఆదరణీయుడు కావలెను. కావున రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యునికి ముఖ్యమంత్రికి సమానమైన వసతులు ఏర్పాటుకావలెను. ఈ మాటను పదే పదే మేము చెబుతూవున్నాము. ఎన్నిసార్లయినా చెబుతాము. ఆ తర్వాత ఇతర ఉపముఖ్యులకు, జిల్లా, ఫిర్కా, గ్రామ స్థాయిలలో అట్టి మార్పును చేయవలసివున్నది.

ఈ మాత్రం చేయలేనిపార్టీ, తన ఇంటిని తాము చక్కదిద్దుకోలేని పార్టీ దేశాన్ని గొప్పగా ఉద్ధరిస్తుందని ప్రజలకు విశ్వాసం కలిగే మార్గమేది?

వోటింగుతో దేశ భవితవ్యం ఆరంభం కాదు, అంతరుకాదు. దేశంలో ప్రజల జీవనాన్ని పునర్నిర్మాణం చేయడంలో ఆనందంతో ప్రజలు పెద్దయెత్తున పాల్గొనేటట్లు, మొన్నటి యుద్ధంలో పాల్గొన్నంత హాయిగా పాల్గొనేటట్లు చేయవలెను.

కాని దీని విషయం ఎవరూ ఆలోచించడంలేదు. ఎంతసేపూ ఆ పార్టీలో ఈ వర్గానికెందరు, ఆ వర్గానికెందరు, ఆఖరున ఏ వర్గంవారికి ఆధిక్యం వస్తుంది అనే వృధా చర్చలలో ప్రజలు పడిపోతున్నారు.

అన్ని వర్గాలను అధిగమించిన దేశం వున్నది. దానిపట్ల దేశంలోకల్లా పెద్దదైన

### వారం వార్త

పార్టీకి గురుతర బాధ్యత వున్నది. ఇతర పార్టీలకు బాధ్యతలున్నవి. తమ శక్త్యానుసారం అవి వాటిని తీర్చుకుంటవి. కాని, ఈ పార్టీ నడకపై వెంటనే జరగవలసిన కార్యక్రమం ఆధారపడి వుంటుంది.

. . .

అదంతా అంతరంగిక విషయం. అంతర్జాతీయంగా మన పలుకుబడి పెరిగిపోయింది. మనం అలీన విధానానికి సూత్రప్రాయంగా కట్టుబడి వున్నాము. కాని మనకు హితులెవరో, విరోధులెవరో – ఆ హితులలో తమ తమ భేదాలెన్నో తెలుసుకోనిగదా మనం ప్రపంచంలో వ్యవహరించ గలిగేది?

ఇటీవలి సంఘటనల ద్వారా సోవియట్ యూనియన్‌తో మనకు గట్టి సంబంధం ఏర్పడింది. సహజంగా ఉభయులం దానిని పటిష్టం చేసుకుంటాం అమెరికా సాయం రాదు గనక స్వయంశక్తిపై ఆధారపడి పుటా రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, స్కాండినేవియాల వంటి రాజ్యాలివ్వగల కొద్దిపాటి సాయంతో మనం నెట్టుకపోవలెను.

రష్యాతో మన సంబంధం తాత్వికమా, రాజకీయమా? రేపటి ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీతో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఒప్పందానికి రావడానికి దానికి సంబంధం వున్నదా?

దేశంలో వామపక్షాలనేకం వున్నవి. వీటన్నిటితో ఒక విధమైన సమాధానానికి వచ్చే ప్రయత్నంచేస్తే మన రాజకీయాలలో అభ్యుదయ పంథా మరింత బలపడదా? అట్లుగాక, కేవలం ఒక వామపక్షంతో దగ్గరి చుట్టరికం ఏర్పరుచుకుంటే, మిగిలినవన్నీ చెల్లాచెదరైపోతే, తత్కాలంగా వోట్ల పండగలో పార్టీకి లాభం రావచ్చునేమో గాని దేశంలో వామ దృక్పథం, ధోరణి బలపడవు.

కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీ దేశంలోని అతివాద శక్తులను కూర్చి కాంగ్రెస్ పార్టీని ఎదిరిస్తామన్నవి. బాలట్ (వోటు) తోనేగాక బుల్లెట్ (పోటు) ద్వారా కూడా శక్తిప్రదర్శనకై వెనుకాడేదిలేదని కమ్యూనిస్టుపార్టీ తనగత మహాసభలో ప్రకటించింది. అటువంటిపార్టీ కాంగ్రెస్‌పార్టీతో పొత్తుకుపోతే ఆ ప్రకటింపుకు అర్థం?

దేశంలోని సర్వోదయ బృందాలు-ముఖ్యంగా యువజనులతో కూడినవి-సోషలిస్టు పార్టీలు, కమ్యూనిస్టుపార్టీలు కలిసి ఒక ఉమ్మడి కార్యక్రమాన్ని వేసుకుని, అర్థం పర్థంలేని కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల ఎంపికను-కాంగ్రెస్‌లోగల కార్యకర్తృత్వ లేమిని దీకొని వ్యవహరించకపోతే వామపక్షోద్యమం ముందుకుపోదు.

ఎన్నికలలో, ఎట్లుయినా యుద్ధంగెలుపు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులకు కలిసివస్తుంది. ఐనప్పటికీ ప్రతిపక్షాలు గట్టిగా నిలిస్తే, దేశంలో చైతన్యం వృద్ధి అవుతుంది. ముమ్ముందు కాంగ్రెస్ ద్వారా లేక ఇతర పక్షాలద్వారా సోషలిస్టు ధోరణి బలపడి సామాన్య ప్రజలకు లాభం కలుగుతుంది.

—కొరవ 5 వ పేజీలో


## రైతులకు సదవకాశము

### వ్యవసాయ సేవా కార్యక్రమము

**ది ఎడ్యుకేషనల్ సర్వీస్ సొసైటి (రిజిష్టర్డు)**

**వెంకటగిరిటౌన్.**

వెంకటగిరి తాలూకాలో అమెరికా అంతర్జాతీయ సహాయ మండలి (USAID) మరియు క్యాథలిక్ రిలీఫ్‌సర్వీసెస్‌వారి సహాయముతో ప్రారంభింపబడినది. 1971 వ సంవత్సరములో వెంకటగిరి, రాపూరు, గూడూరు, కాళహస్తి తాలూకాలలో 119 బావులలో బోరింగులు వేయబడి, వూట అధికముచేయబడినది.

**ఈ పథకముక్రింద రైతులకు యీదిగువ కనబరచిన మిషన్లు పంపబడును.**

కంప్రెసరు.– బావులలో 2" బోర్లు ప్రక్కలకు, క్రిందకువేయుటకు.
డ్రిల్లు:– 5" బోర్లువేయుటకు.
క్రేను:– క్రొత్తబావులు త్రవ్వుటకు, మరియు పాతబావులలో పూడిక యెత్తుటకు.
ట్రాక్టరు:– అన్నిరకముల వ్యవసాయ పనులకు.

వివరములు యీదిగువ అడ్రసుకువ్రాసి తెలిసికొనవచ్చును.

**జె. వి. నరసింహారావు,**
ప్రెసిడెంట్, వ్యవసాయసేవా కార్యక్రమము

## అమెరికన్ ప్రజలు మనకు వ్యతిరేకులుకారు!

# నిక్సన్ భారత వ్యతిరేక విధానాన్ని వారు ఈసడించుకొంటున్నారు!

"........The Indo-Pakistan war has come and gone, and Bangla Desh has become a reality. I am sure you realise that the position taken by President Nixon was abhorred by most of the educated and knowledgable people in this country. Millions of people like ourselves were horrified beyond measure by his indictment of India as the aggressor. Those who were ignorant of situation, or for some personal reason had a commitment to Pakistan, of course followed the lead of the President, and yet many of these people have been perplexed and troubled. It has been a sorry episode in our foreign policy, and a complete diplomatic failure. Fortunately, it has been a triumph for India, especially a moral triumph, and it has solved for all time the problem of a really dangerous and threatening Pakistan. However, I am sure most Indians realize that Bangla Desh itself is a difficult problem to solve – its viability and its future allegiance. And then what happens if West Bengal want to leave the Indian Union and join Bangla Desh? I can see trouble ahead. But so far India has handled itself in the international arena with confidence, decisiveness modesty and generosity. Madame Gandhi is quite a politician! And all Indians have a right to feel proud."

**శ్రీ ఎన్. జనార్దనరెడ్డి**

–మొన్నటి భారత-పాక్ యుద్ధంగురించి అమెరికన్ల వైయక్తిక భావాలకు యిదొక దర్పణం. కాలిఫోర్నియాకు చెందిన శ్రీ షెక్‌వెర్త్ యిటీవల నాకు వ్రాసిన జాబు యిది. ఇండో-పాక్ యుద్ధం అంతమై, బంగ్లాదేశ్ ఒక వాస్తవంగా రూపొందింది; విద్యావంతులు, విజ్ఞానవంతులు ఐన అమెరికన్లు ప్రెసిడెంట్ నిక్సన్ వైఖరిని యీసడించు కుంటున్నారని; భారతదేశాన్ని దురాక్రమణదారుగా నిక్సన్ చిత్రించడం లక్షలాది అమెరికన్లకు అసహ్యం కల్గించిందని; యథార్థ పరిస్థితి తెలియనివారు, లేక పాకిస్థాన్‌ను వ్యక్తిగతంగా అభిమానించే వారు నిక్సన్ విధానాన్ని అనుసరించినా అధిక ప్రజను అది కలవరపరుస్తూందని; అమెరికా రాజనీతి వైఫల్యానికి అది నిదర్శనమని – ఆలోన లేఖలో పేర్కొన్నారు.

70 రోజుల ప్రపంచయాత్ర ముగించుకుని మేము భారతదేశంలో అడుగుపెట్టిన సమయంలో భారత-పాకిస్థాన్ యుద్ధం ముమ్మరంగా సాగుతూంది; అమెరికా ప్రభుత్వం పాక్‌కు మద్దతునిస్తూ, మన దేశంపై విషం కక్కుతూవుంది. మేము రాగానే చాలమంది 'మనపట్ల అమెరికన్లు ఎలా వున్నారు, మిమ్మల్ని యెలా చూచారు' – అని ప్రశ్నించారు.

ఇక్కడ యెంతమంది, ఎంత ఆదుర్దాతో మమ్మల్నీ ప్రశ్నలడిగారో, అమెరికాలో అంతకన్నా అధికంగా, ఆతురతతో మన కాందిశీకుల సమస్యను గూర్చి ప్రతిచోట ప్రతిఒక్కరు అడిగారు. 'మీ జనాభా మీకే తలకుమించిన భారంగావుంటే, న్యూయార్క్ జనాభా అంతవున్న బంగ్లాదేశ్ కాందిశీకులను మీరెలా భరిస్తారు? పాక్ సైనికపాలనమండి బంగ్లాదేశ్‌ను విముక్తం చేయకపోతే మీకు గత్యంతరమేమిటి? కాందిశీకులు తిరిగి తమదేశానికి వెళ్తారనే నమ్మకం మీకువుందా"– అని యెందరో అమెరికన్లు – మనల్ని గురించి సమగ్రంగా తెలిసికోవాలన్న సానుభూతితో–మమ్మల్నడిగారు. మేము వెళ్ళిన ప్రతిచోట యిదే ప్రస్తావన. భారతీయులన్నా, మన సమస్యలన్నా అమెరికన్లకెంతో సానుభూతి, శ్రద్ధ. మేము చూచిన సంస్థల్లోను, క్రైస్తవ దేవాలయాల్లోను కాందిశీకుల కష్టాలను చిత్రరూపంలో ప్రదర్శించడం చూశాము. 'కాందిశీకులను ఆదుకోవడం మానవ కర్తవ్యం' అని వ్రాసివుండడంకూడా చూశాము.

సాధారణంగా అమెరికన్లు యెక్కడైనా సరే- మానవతా సమస్య (Humanitarian problems) లకు యెక్కువ ప్రాధాన్యతిస్తారు; శ్రద్ధచూపుతారు; యథోచితంగా సహాయపడాలనే ఆకాంక్ష వ్యక్తం చేస్తారు. కోటీశ్వరుడైనా, సామాన్యుడైనా- ప్రతివాడు తన శక్త్యానుసారం ఆదుకోవాలని ఆశిస్తాడు.

ఇంకో సంగతేమం – అందరు చదువు సంధ్యలు గలవారైనా, చాలామంది రాజకీయాల జోలికిపోరు; వాటిని గూర్చి తెలిసికోవాలని ప్రయత్నించరు. విచిత్రమేమిటంటే – మన ప్రధానిపేరు చాలామందికి తెలియదు. చికాగోలో జరిగిన ఈ చిన్న సంఘటన చూడండి-

ఒక హాస్పిటల్ చూడ్డానికి వెళ్ళాం మేము. ఆ హాస్పిటల్ నిర్వాహణాధికారి డాక్టర్ హోల్‌మన్ మమ్మల్ని తీసికెళ్ళాడు తర్వాత ఒక పెద్ద హోటల్‌కు భోజనానికి వెళ్ళాం. నేనాయనతో 'మీ దేశస్థులు ఇతర దేశాలను గురించి యెక్కువగా తెలిసికో ప్రయత్నించరు. మీ దేశాన్నిగూర్చికూడా మీకంటే మాకే యెక్కువ తెలుసేమో! కెనడీ మరణానికి మీకన్నా భారతీయుల హృదయాలే ఎక్కువగా ఆర్ద్రమైనాయేమో' అన్నాను. వెంటనే ఆయన నొక వైటింగ్ గర్ల్‌నుపిల్చి 'భారతప్రధాని యెవరో నీకు తెలుసా' అని అడిగాడు. ఆరోజు శ్రీమతి ఇందిరాగాంధి వాషింగ్టన్‌లోనే వుంది. ఆ వైటింగ్‌గర్ల్ అన్నదిగదా – 'నాకు తెలియదు; నాకు తెలిసిందల్లా ఒక్క నెహ్రూయే' పాపం-మాహోస్ట్ యిరుకున పడ్డాడు. అవతల టేబిల్‌లో వున్న యింకొక అమెరికన్ యీ సంభాషణవిని పక్కుననవ్వాడు. నవ్విన పెద్దమనిషికైనా తెలియకపోతుందా అని కాబోలు మా మిత్రుడు అతన్నీ అడిగాడు. అతడూ 'తెల్లమొహం' వేశాడు! ఆ తెల్లముఖం యెవరోకాదు– డిట్రాయిట్‌సిటీ మేయర్! –ఇదీ అమెరికన్ల రాజకీయ పరిజ్ఞానం! మనదేశంలో -వందాయిటీ రాజకీయ్యాలపుణ్యమాఅని– యింటా బయటా, బళ్లో గుళ్ళో, వీధుల్లో బస్సుల్లో యెక్కడ విన్నా రాజకీయచర్చలేకదా! అమెరికన్లకిలాంటి చర్చలు పట్టవు. ఏదైనా మానవతాదృక్పథంతో నిండిన సమస్యలే వారి ఆలోచనల్లో మెదల్తుంటాయి.

మన దేశాన్నిగూర్చి అమెరికన్లకెంత తక్కువతెలుసో యింకొక వుదాహరణ చెప్తాను– అక్రాన్‌లో ఒక సమావేశంలో మేము వారాడు సంస్థలకు సంబంధించిన ఫిలిం ప్రదర్శించాము. అందులో కాలేజి ఎన్.సి.సి.ని చూచి ఒక విద్యార్థి 'గాంధీజీ అహింసా సిద్ధాంతాలను ఆచరించే మీకు మిలిటరీ శిక్షణెందుకు?' అనడిగాడు. ఇంకో 12 యేళ్ళ విద్యార్థి- 'మీ దేశంలో చాలామంది పిల్లలకు తిండి, గుడ్డకూడా లేవట నిజమేనా?' అని అడిగాడు. అంత పసివయస్సులోకూడా సాటి మానవుల సమస్యలపట్ల యెంత అవగాహనం, సానుభూతి వ్యక్తపరుస్తారో చూడండి. భారతీయులంటే గౌరవం చూపుతారు. స్త్రీని మనం ప్రధానిగా యెన్నుకున్నందుకు అమెరికన్ వనితలు యెంతగానో అభినందిస్తారు.

పాక్ అభిమానం నిక్సన్‌కే పరిమితం; అమెరికన్లు అంతగా పట్టించుకోరు. అసలు తూర్పు, పశ్చిమ పాకిస్తాన్ల మధ్య వేయిమైళ్ళకు పైగా భారత భూభాగమున్నదన్న సంగతికూడా చాలామందికి తెలియదు ఐనా

—తరువాత 7 వ పేజీలో

## బాంగ్లాదేశ్ పుట్టిన రోజు

**శ్రీ ఉండేల మాలకొండారెడ్డి**

పదహారు డిసెంబరురోజు
బంగ్లాదేశ్ పుట్టినరోజు
పాకిస్తాన్ క్రూరనియంత
పాపాలకు అంతరోజు॥

ధర్మాలో ధర్మవిజయ
ఢంకా మ్రోగించినరోజు
గ్రబార్ణవం ఆనందంతో
పరవళ్లు త్రొక్కినరోజు॥

"జిన్నా" రక్తహస్తాలతో
జీవం పోసిన జరాసంధుని
భారతభూమి భీమసేనుడు
ఖడ్గంగా చీల్చిన రోజు॥

ఇందిరా దాతదక్ష్యం
ఇండియా ప్రజా సమైక్యం
రూఢిగా మన చరిత్రలో
ఋజావు చేసికొన్న రోజు॥

ప్రజాస్వామ్య రక్షణకై
ప్రతి గొప్ప మహాదేశం
మేకవన్నె పులియే యని
లోకానికి తెలిపిన రోజు॥

దూత గద్దకి రెక్కల్కే
పోరాటనం ప్రదర్శించి
అమెరికా నౌకాదళం
అగాధంలో దిగిన రోజు॥

న్యాయానికి శిరసు వంచి
నడచుకొనే భరత భూమి
నిజమైన స్నేహితులెవరో
నిరూపించినట్టి రోజు॥

పిట్టలపలె "శాబర్" జెట్లుల
కొట్టిన మన "నాట్" విమానం
నాటుసరుకు కాదు సుమా అని
చాటుకొన్న గొప్ప రోజు॥

"గాజీ" జలాంతర్గామిని
నాజూరుగ హతమార్చిన
వికాల నౌకా శక్తిని
విశ్వం గుర్తించిన రోజు॥

స్వయం శక్తి లేకుండా
జాతి బ్రతుక జాలదని
పరాశ్రయం ఎవరికైన
ప్రమాదమని తెలిపిన రోజు॥

—తరువాత 7 వ పేజీలో

## ప్రజా విజయం

**శ్రీ నారపరెడ్డి**

దేశమాత

ఈ యుద్ధం ఈ విజయం
ఎందరు తల్లుల కడుపుకోత
ఎందరు సతీమణుల
నొసటి కుంకుమ తుడిచివేత
అంగవికలుల హాహాకారం
అనాథబిడ్డల ఆర్తారావం
భారతయువ కిశోరాలు
అభిమన్యులు బాలచంద్రులు
మాతృదేవి పదార్చనలో
బలివేదికనెక్కిన ధీరులు
ఆత్మార్పణ చేసిన వీరులు
ఎన్ని కుటుంబాల విధ్వంసనలో
ఎందరు యువకుల రక్తంలో
ఈ విజయపతాక తల యెత్తిందో
ఈ విజయశంఖం నినదించిందో
తలచుకొన్న నాగుండెలు దద్దరిలును
నా ప్రాణం గడగడ లాడును

ప్రజాకంఠం

ఎవరు కోరుకొన్నారీ యుద్ధాన్ని
వ్యక్తియోన్నత్య పిశాచ వీరత్వాన్ని
తప్పించుకుని బయటబడ్డ
కోటిమంది ప్రాణార్తుల
ఆసరింది ఆశ్రయమిచ్చినందుకు
ఈర్ష్యాద్వేషాలు చెలరేగి
యుద్ధరాక్షసి సవాలుచేస్తే
మనపై పిడుగులు గురిపిస్తే
అనవలమై తలవంచగలమా?
అందుకే మన వీరజవానులు
విచ్చిర పిడుగులైనారు
మరఫిరంగులైనారు
మృత్యునావలైనారు
జనుపవేగులైనారు
ప్రళయరుద్రులైనారు
శత్రుభూమిలోనే
యుద్ధరాక్షసికి గోరీకట్టారు.
శాంతిని నిలబెట్టారు
కులమత పార్టీలకు
కుహనా రాజకీయాలకు
అతీతంగా ఐక్యంగా
సైన్యాలకు వెన్నుబలంగా
నిలిచింది భారత ప్రజాబలం
అదే భారత సమైక్యతాదర్శనం
శత్రువుకు విశ్వరూపసందర్శనం
ఇది భరతజాతి విజయం
ఇది భారత జనవిజయం
మానవతకే మహోజ్జ్వల విజయం
ఈ పవిత్ర విజయం
కులమత కూపాల
దుర్గంధం విరజిమ్మే
ఎన్నికలకు బలికారాదు
పార్టీస్వార్థ ప్రయోజనాలకు
నినాదం కారాదు
ఆ ఘోరమే జరిగితే
ఈ జాతికి నిష్కృతిలేదు
ఈ దేశానికి ప్రజాస్వామ్యం
రానే రాదు!

---

## రాజాం డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

**O. S. 225 of 1970 E. P. 60 of 1971**

చేపోదుల రాములు — — — —వాది (డిక్రీహోల్డరు).
బోరబొట్ల నాయుడు వగైరాలు — — —ప్రతివాదులు.

ఈ నెంబరు డి. హో. కి రావలసిన అమలు మొత్తం ఖర్చులుకుగాను లక్ష్మారాయపురం వురఫ్ కుమ్మరఅగ్రహారంలోని 2-వ ప్రతివాదికి భర్తయున్ను 1, 3 నుండి 8 ప్రతివాదులకు తండ్రి అయిన అప్పారావునాయుడు తాలూకు యీ క్రిందివివరించిన షెడ్యూలుదాఖలా మెట్టువల్లం భూములు పైకోర్టులో 25-1-72 తేది పగలు 10 గం. లగాయతు సాయంత్రము 5 గంటలులోపున వేలంవేయబడును. గాన వలయువారు వచ్చి పాడుకొనవచ్చును.

| వ. నెం. | జిల్లా | తాలూకా | గ్రామం | భూమివివరం | పట్టా నెం. | సర్వే నెం. | లెటరు | విస్తీర్ణం | శిస్తు | హెక్టార్లు | రిమార్కు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | శ్రీకాకుళం | పాలకొండ | లక్ష్మారాయపురం వురఫ్ కుమ్మర అగ్రహారం | మెట్టు | 20 | 3 | 19 | 0-20 పూరా | 0-56 | 0-80 | ప్రతివాదులుకు విక్రయపు హక్కుగలవు. తనఖాలులేవు. |
| 2. | ,, | ,, | ,, | పల్లం | 20 | 22 | 9 | 0-10 | 0-86 | 0-140 | |
| 3. | ,, | ,, | ,, | పల్లం | 20 | 23 | 7 | 0-18 | 1-54 | 0-72 | |
| 4. | ,, | ,, | ,, | పల్లం | 20 | 24 | 9 | 0-28 | 2-38 | 0-112 | |
| 5. | ,, | ,, | ,, | పల్లం | 20 | 24 | 22 | 0-03 | 0-28 | 0-12 | |
| 6. | ,, | ,, | ,, | మెట్టు | 28 | 11 | 11 | 0-27 | 0-74 | 0-108 | |
| | | | | | | | | మొత్తం 1-06 | | | |

| ప్రతి | డి. హో. వాల్యు | అమీనా వాల్యు | సర్కారు పాట |
|---|---|---|---|
| 1. | 40-00 | 300-00 | 300-00 |
| 2. | 60-00 | 250-00 | 250-00 |
| 3. | 108-00 | 450-00 | 450-00 |
| 4. | 168-00 | 700-00 | 700-00 |
| 5. | 18-00 | 75-00 | 75-00 |
| 6. | 54-00 | 405-00 | 405-00 |

ఆర్. వి. సూర్యనారాయణ, డి. హో. వకీలు.

# ఎలక్షన్ ముచ్చట్లు

అభ్యర్థుల నిర్ణయం మహావరంగా జరిగిందని, అర్థ తలమీద బిగలేదని తిమ్మారెడ్డిగారంటే, పి సి సి ప్రెసిడెంటు ఇస్మాయిల్‌గారికి మూడు రోజుల కోసం వచ్చింది. కొత్తగావచ్చిన ఇస్మాయిల్‌వంటి కాంగ్రెస్ నాయకులుకూడా ఆకాశంలో విహారంచేస్తున్నారుకాని, భూమి మీద వాస్తవ పరిస్థితులు గుర్తించలేకున్నారు; గుర్తించినా బహిరంగంగా చెప్పలేకపోతున్నారు. ఏజిల్లాలో చూసినా ముఠాల బాలికారేవాని, అందరుకలసి అర్హులైన అభ్యర్థులకొరకు పరిశీలన చేసినట్టు కనపడదు. అభ్యర్థుల సెలక్షన్ గ్రూపువారీగా జరిగిందనేది నెల్లూరువిషయం తీసుకుంటేనే తెలుస్తుంది. ఇస్మాయిల్‌గారికి పెన్‌పిచ్చి కాస్త ఎక్కువగా వున్నట్లుంది. అందువల్ల రోజూ ఏదోఒక ప్రకటన అనవసరంగా, అసందర్భంగా దించివేస్తున్నారు.

నెల్లూరులో 11 స్థానాలకు మొత్తం ఎన్నిదరఖాస్తులొచ్చింది తెలియలేదుకాని, అడ్‌హాక్‌కమిటీలో 51 పేర్లు ప్రతిపాదిస్తే, 33 పేర్లు సిఫారసు చేయబడినాయి. కొండయ్యవర్గానికి సంబంధించిమాత్రం ఒక్క కోవూరులోతప్ప, తక్కిన అన్ని నియోజకవర్గాల్లో సమానంగా ఓట్లు వచ్చాయి. కోవూరులోమాత్రం శ్రీ గంగవరపు తిరుపతినాయుడు కొండయ్యవర్గం అభ్యర్థి శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డికి ఓటువేయలేదు. బహుశా పెళ్ళకూరు వార్తలో, మేగొరె మొగమాటమో వుండవచ్చు. సంజీవరెడ్డి-మేగొరె వర్గాల ఓటింగు పొకవిధంగాలేదు; గందరగోళంగావుంది. అది తెలిసిన గందరగోళం; ముందుగానే తమ వారికి చీట్లుయిచ్చి ఏఏనియోజకవర్గంలో ఎవరెవరికి ఓటువేయవలసింది ఆదేశించి ఓటువేయడం జరిగింది. ముఖ్యులైన దరఖాస్తుదారులను సంతృప్తిపరచడానికో, రాజకీయ ఎత్తుగడలకో, ఓట్లు విభజించడం జరిగింది. ఈగ్రూపు ఓటింగులో మేగొరెదే పైచెయ్యి అయిందని చెప్పితీరాలి. ఓట్లను బట్టిపైన సెలక్షన్లు వుండకపోయినా, వర్గబలాలదృష్టితో వాటికి విలువ, ప్రాధాన్యత వుంది.

అడ్‌హాక్ కమిటీలో సుందరాచారి రాజీనామావల్ల కొండయ్యవర్గం ఒకఓటు నష్టపడింది. పిసిసి వాళ్ళు చెప్పిన 7 మందిలో ఒక్క చక్కా మాలకొండయ్య మాత్రం కొండయ్య వర్గీయుడయ్యాడు. తక్కిన అర్గురు సంజీవరెడ్డి-మేగొరె వర్గమును అనుసరించినట్లుంది. చక్కా మాలకొండయ్య సభ్యత్వం కొంత వివాదాస్పదమైంది. పూరుపేరు లేకుండా సి. మాలకొండయ్య అని పి సి సి వాళ్ళు ప్రకటించేవరకు, ఆయన చక్కా మాలకొండయ్య ఎందుకు కావాలి, ఇంకొకరెందుకు కాకూడదు అని కుంటి అక్షేపణ ఒకటి కాలక్షేపానికి తేబడిందట. అటువంటి పేర్ల పొరపాట్లు, అస్పష్టతలు ఇంకా వున్నాయి. అందువల్లనో, సంజీవరెడ్డి చెప్పినందువల్లనో సర్దుబాటై పోయినట్లుంది. కమిటీలో ఇంకే వివాదము తలెత్తినట్టులేదు

అడ్‌హాక్‌కమిటీ సమావేశానికి ముందు జిల్లా రాజకీయాలు ఏ ఏ వంపులు తిరుగుతాయో, ఏ రూపం ధరిస్తాయో అనే వాతావరణం వుండినది. ఒక సమయంలో సంజీవరెడ్డి-మేగొరె విడిపోయినట్లే అనిపించింది; కాని కథ సర్దుబాటైనారు. ఆంతం వారి వర్గనాయకత్వం వెంకటరెడ్డిగారికి మారింది. ఈమార్పులోని నిరంతర రహస్యమేదిటో కాని, వెంకటరెడ్డిగారు మాత్రం గ్రూపు సంబంధాలలో నూతనాధ్యాయం ప్రారంభింపదలచినట్లుంది. కొండయ్య, ఎస్. సి. వగైరావగైరాలవద్దకు రాయబారాలను పంపడం, మంతనాలు సాగడం జరిగింది. కాని చివరి క్షణంలో ఏమనుకున్నారో ఏమో, మేగొరెతోనే సర్దుబాటై అడ్‌హాక్ కమిటీలో ఒకటిగా కనబడ్డారు. వెంకటరెడ్డిగారి ఈ ద్వైతానికి రకరకాల వ్యాఖ్యానాలు వినిపించాయి. నిజంగానే మేగొరెతో విభేదిస్తున్నారని ఒక మాట; కాదు కొండయ్య వర్గాన్ని గందరగోళం పట్టించడానికి పన్నాగమని ఇంకో వాదం. ఇలా వాదించుకుంటుండగానే సర్దుబాటు జరిగిపోయింది. బహుశా వుభయ శ్రేయోభిలాషియైన శ్రీ గునపాటి ఈ చీలికను నివారించి వుంటాడు.

వెంకటరెడ్డిగారి రాయబారాల విషయం తెలిసికూడా, మేగొరె పరిస్థితులు గమనిస్తూ, తొణకకుండా వుండిపోయినట్లుంది. ఆ వైఖరి అతనికి మంచి లాభాన్నే చేకూర్చిందనాలి. ఆయన తన స్థితిని దృఢతరం చేసుకోగలిగారనే చెప్పాలి. మూడు వర్గాలలో మొదటివాడుగా నిలువగలిగాడనే చెప్పాలి. ఏమంటే, అభ్యర్థుల సెలక్షన్‌లో మేగొరె తన అభీష్టాన్ని నెరవేర్చుకోగలిగినట్లుగా, అనంవారు నెరవేర్చుకోలేకపోయారేమోనని మా అభిప్రాయం. అభ్యర్థులకొచ్చిన ఓట్ల సరళినిచూస్తే మాకావిధంగా అనిపిస్తుంది. అందువల్ల వెంకటరెడ్డిగారి ఎత్తుగడ రెండువిధాల విఫలమైందని పరిశీలకులు భావిస్తున్నారు.

పెళ్ళకూరు రామచంద్రారెడ్డి గారు కోవూరులో మూడవవాడయ్యాడు. ఏ వర్గీయుడూ కాలేకపోవడమే ఈ అధఃస్థానానికి కారణమనిపిస్తుంది. ఏమైనా వీరికి ఐదు ఓట్లయినా వచ్చాయంటే ఆఖరు నిమిషంలోనైనా ఎవరో ఒకరి సహకారం పొందివుండాలి. ఆ సహకారం కొండయ్య వర్గంనుండి మాత్రంకాదు.

వెంకటగిరి యువరాజాలపాత్ర విచిత్రమైంది. వీరి పరిస్థితిలో ఇంకెవరైనా వుండివుంటే, శాసించివుందురు. వీరికి స్వతంత్రమైన అస్తిత్వంలేదు, ధైర్యమైన వైఖరిలేదు; అన్నిటా బలహీనులనే రుజువుచేసుకుంటుంటారు. వెంకటగిరిలో స్వతంత్రంగా నిలబడగలిగిన స్వంతబలాన్ని వీళ్ళు ఈనాటికీ సంపాదించుకోలేకపోయారు. నిలబడడానికి రాఘవరెడ్డి ఆధారమన్నా కావాలి, వెంకటస్వామిరెడ్డి వూతన్నా కావాలి. వీరి బలహీనత, అస్వతంత్రత, అనిర్ణయత జిల్లా రాజకీయాలలోకూడా ద్యోతకమవుతుంది. కొండయ్య వర్గాన్ని కాదనలేరు; జి. వ. అంటే చలిజ్వరం! లేకుంటే అడ్‌హాక్ కమిటీ సమావేశంలో పాల్గొనలేక పలాయనం కావడమేమిటి? ఆ సభ్యత్వాన్ని నిరాకరించివుంటే ఇంతకంటే గౌరవంగా వుండేదిగదా!

అడ్‌హాక్ కమిటీ సిఫారసులనుబట్టి తెల్లవారేవరకుదరం ప్రకటిస్తున్నారు. వీరి సిఫారసులకు క్రాసి వేసి, దరఖాస్తుదారుల్లో ఎవరినైనా సెక్టు చేయవచ్చునంటున్నారు. అందువల్ల అడ్‌హాక్ కమిటీ రాజకీయాలచర్చ అప్రస్తుతం. నెల్లూరులో ఎవ్వరూలేరు. అడ్‌హాక్‌కమిటీలిస్టులో బాటు అందరూ అదైల్లోనే హైదరాబాదు పోయారు. అక్కడి సంగతులు విచారిస్తే, ప్రతి ఒక్కరిది 'అక్రందనంగా' వుందని తెలుస్తున్నది. ఎవరి ప్రయత్నాలు వారివే కాని, ఏరెండు గ్రూపులూ ఒకటిగా కలసి వ్యవహరించడంలేదనికూడా తెలిసింది. ఇంతకంటే ఇంకేమీ చెప్పగలిగినవారులేరు.

! ! !

ఇక వివిధ నియోజకవర్గాలలో అభ్యర్థుల అవకాశాలనుగూర్చి పరిశీలిస్తాము.

నెల్లూరు ఎల్. వి. కృష్ణారెడ్డిదేనని పిస్తుంది. రాఘవయ్యగారు అంత వుత్సాహంగాలేరు, ఆరోగ్యమూ సరిగాలేదు. శాసనమండలిద్వారా సేవచేసే అవకాశం కల్పించమని ఆయన ముఖ్యమంత్రిని కోరినట్లు తెలుస్తున్నది. పి సి సి నిర్ణయించుకొన్న సూత్రాల ప్రకారం మునిసిపల్ ఛేర్మన్‌పదవి, సెంట్రల్‌బ్యాంకు-కన్స్యూమర్ సొసైటీ అధ్యక్షత అనం వెంకటరెడ్డిగారి అభ్యర్థిత్వానికి అనర్హతలు. అదీకాక, ఒక కుటుంబంలో యిద్దరికి యివ్వడమనేది అసాధ్యం. అందువల్ల వెంకటరెడ్డిగారి ప్రశ్న వుండబోదు. మిగిలింది కృష్ణారెడ్డే. అయితే దమయంతిదేవిని నెల్లూరులో పోటీచేయమని పిసిసి కోరవచ్చునని ఒకవదంతి.


## దేశరక్షణనిధి
## 7 లక్షలు దాటింది!

నెల్లూరు జిల్లాలో రక్షణనిధి వసూళ్ళ మొత్తం ఈరోజు 7 లక్షలు దాటింది. ఈరోజు వచ్చిన పెద్దమొత్తం శ్రీ మాగుంట రాఘవరెడ్డిగారిది రూ 10,500 లు.


కోవూరు పెళ్ళకూరు రామచంద్రారెడ్డి గారికివ్వబడుతుందని హైదరాబాదులో గట్టిపుకారు. దమయంతమ్మ ఒకటుంది. చూడాలి!

రాపూరులో నరసింహప్రసాద్ అభ్యర్థిత్వాన్ని శ్రీ సంజీవరెడ్డి ఎందుకు ప్రతిపాదించాడో అర్థంకావడంలేదు. చేగా రామగోపాలరెడ్డి రాపూరు సీటును స్థానికునికే యివ్వవలసిందిగా కోరుతూ, సంజీవరెడ్డి మీద ఆరోపణలుచేస్తూ కాంగ్రెస్‌అధ్యక్షునికి ఒక పెద్దజాబువ్రాశాడు. ఎవరెన్నిచెప్పినా, ఏమి వుకాకున్నా యీ సీటు సంజీవరెడ్డికే వస్తుందనిమాఅభిప్రాయం.



నెల్లూరు అడ్‌హాక్‌కమిటీ సమావేశానికి పిసిసి పరిశీలకులుగావచ్చిన శ్రీ పాండవన్యాన్ని ముట్టడించిన దరఖాస్తుదారులు.

ఆత్మకూరులో దాక్టరుగారి పేరు ముందుకు రావడం మాకు కొంత ఆశ్చర్యాన్నే కల్గించింది. సంజీవరెడ్డి దృష్టి శ్రీహరినాయుడు మీదవుండినది. సామంతుల సుబ్బారెడ్డిచేత మేగొరె దరఖాస్తు వేయించాడు కడకు డాక్టరుగారి అభ్యర్థిత్వం మొదటిదైంది! దీన్నిబట్టి యేమనుకోవాలి? ఈ సీటును కొండయ్య తెచ్చుకోగలడని మా విశ్వాసం. కొండయ్యవంటి చదువుకొన్న వాడికి, ఎటువంటి సమస్యకైనైనా అనర్గళంగా మాట్లాడగలిగిన వాడికి, వ్రాయగలిగిన వాడికి సీటురాకుంటే అన్యాయమే అవుతుంది.

గూడూరులో మేగొరె అభ్యర్థి వేమారెడ్డి రామచంద్రారెడ్డికి అత్యధికమైన ఓట్లు వచ్చాయి. సంజీవరెడ్డి అభ్యర్థి అనుకున్న యస్. వి. కె. కు నామకార్థం రెండు ఓట్లు రావడం విచిత్రంగానే వుంది. మామూలు పరిస్థితుల్లో టిక్కెట్ రామచంద్రారెడ్డికే రావాలి. ఎ. సి. కి సైకిల్ యోగం తప్పేట్లు లేదంటారు - హైదరాబాదు వాతావరణాన్ని గమనిస్తున్నవారు.

సూళ్ళూరుపేటలో దొడ్డి వీరాస్వామి మేగొరె అభ్యర్థి; యువకుడుకాదు, దరఖాస్తుకోసం జీవాలు నేర్చుకున్నట్లుందని ఎవరోఅన్నారు పిట్టల వెంకటసుబ్బయ్య సెలెక్షన్ ఖాయం కావచ్చు. రాజాగారు అల్లం కృష్ణయ్యనేమైనా ప్రయత్నిస్తారో? ఇక్కడ బి. ఎ. లు, ఎం. ఎ. లు కూడా వున్నారు. చదువు అర్హతలక్రింత పరిగణకు రాదుగదా!

సర్వేపల్లిలో దానము, పోలయ్య ఇద్దరికి ఓట్లేసినట్లున్నారు సంజీవరెడ్డి-మేగొరె వర్గీయులు. దానం ఏ వర్గమో మేము ఖచ్చితంగా చెప్పలేముకాని, పోలయ్యమాత్రం వెంకటాచలపతి అభ్యర్థి. నానాదాసు మొన్న పార్లమెంటు ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థితో పోటీచేశాడనే అనర్హత ఒకటుంది. పాతికేళ్ళనుండి కాంగ్రెస్‌ను కనిపెట్టుకొనివున్న యువకుడు దానాకి ఈ సీటు ఇవ్వకూడదా?

వెంకటగిరిలో రాజాగారి అభ్యర్థి ఓరేపల్లి వెంకటసుబ్బయ్య. ఆయనకు వ్యతిరేకంగా కొండయ్య వర్గీయులు వేరే అభ్యర్థిని సూచించడం ఆశ్చర్యంగానేవుంది. రాజాలు తమకు అనుకూలం కాదనుకున్నారేమో! ఇక్కడ సూటికి సూరుపాళ్ల వెంకటసుబ్బయ్యకే వస్తుంది. అందుకు ఆయన అర్హుడుకూడా.

కావలిలో మేగొరె అభ్యర్థి మొదట వచ్చాడు కొండపనాయుడుకి సమితి అధ్యక్షతనే అనర్హతకూడావుంది. సి. ఆర్. అర్హతలను ప్రశ్నించడానికిలేదు. రెడ్డిఅనేది తప్పు. అయినా ఆయనెందుకు ఈరొంపిలో దిగడం? కావలిసీటువస్తే సుబ్బానాయుడికి రావాలని, లేకుంటే గిరిజనుడికో, వెనుకబడిన తరగతులవారికో పోవాలనిఅంటారు.

ఉదయగిరి ముస్లింరాజ్యమని ఐయట పెద్ద అపోహ. అందువల్లనే అది అబ్దుల్ ఖాదర్‌గారికి పోతుందాఅని పరిశీలకుల అనుమానం. చెంచురామయ్య విద్యావంతుడు, యోగ్యుడు, వెనుకబడినకులంవాడు; కాని సమితి అధ్యక్షుడనే అనర్హతవుంది. 1967 లో పోటీచేసి ఓడిపోయినవాడు రామయ్యచౌదరి. న్యాయమైతే అతనికి అవకాశమివ్వాలి. ఏమి చేస్తారోమరి!

అల్లూరు నియోజకవర్గంలో దరఖాస్తుదారులందరుకాని, ప్యానల్ అభ్యర్థులుకాని హేమాహేమీలు. సెంట్రల్ ఎలక్షన్ కమిటీలోవున్న బ్రహ్మానందరెడ్డిగారు పాపిరెడ్డిగారి అభ్యర్థిత్వానికి బలమని పరిశీలకుల వూహ. పైగా పాపిరెడ్డి పాత పోషకుడు. ఆర్. డి. ఆర్. మొన్న కాంగ్రెస్ 'ఓ' అభ్యర్థిగా పోటీచేసి, ఇప్పుడు 'ఆర్' టికెట్ అడగడం ఎట్లున్నదంటారు?

మనం ఇక్కడకూర్చొని లెక్కలువేసుకొంటూ, వూహాగానాలు చేసుకోవలసిందే కాని, ఢిల్లీలోచూస్తే బ్రహ్మాండమైన ఆశ్చర్యాలు ఉండబోతాయా అనిపిస్తుంది. సెలక్షన్లలో చాల surprises వుండబోయేట్లేవుంది! — మా. రా. వ




## వివాహమునకు—ముందు—వెనుక
## పోయిన యవ్వనమును తిరుగా పొందండి.

మీవ్యాధి ఏరకమైనను దిగులుపడవద్దు. పురుషత్వంతక్కువ ఇంద్రియ బలహీనత, బాల్యంలో వృద్ధత్వం, స్వప్నస్కలితం శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్కలితం, మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములు గలవారు శృంగార రహస్య నిపుణులైన డా. సూరజ్ చౌదరి గారిని సంప్రదించండి.

**సూరజ్ చౌదరి డిస్పెన్సరీ** కో-ఆపరేటివ్‌బ్యాంకు ఎదుట, (మదీనా వాచ్‌కంపెని ప్రక్కన) 16/112, ట్రంకురోడ్డు—నెల్లూరు.



# PHILIPS

## మోసపోవద్దు!



మార్కెట్టులో ఫిలిప్సు డూప్లికేటు బల్బులు, ట్యూబు లైట్లు, ఫిట్టింగులు అమ్మబడుచున్నవి. మోసపోవద్దు.

## ఫిలిప్సు డీలర్సువద్దనే కొనండి.

| | | | |
|---|---|---|---|
| 25 వాట్లు బల్బు | రూ 2-50 లు. | 4' ఫిట్టింగు ట్యూబుతో | రూ 37-00 లు. |
| 40 „ | 2-60 | 2' „ | 35-00 |
| 60 „ | 2-60 | 4' ఫిలిప్సు ట్యూబు | 12-00 |
| 100 „ | 2-90 | 2' „ | 11-00 |

**సాయినాథన్ అండ్ కంపెనీ, నెల్లూరు.**
ఫోన్ నెం. 78.

# నెల్లూరు అడ్‌హాక్ కమిటీ సిఫారసులు

నెల్లూరుజిల్లా కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ 17 తేదీ శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి అధ్యక్షతన, పిసిసి పరిశీలకుడు శ్రీ పొంచ ఐస్మాయిల్ పర్యవేక్షణలో జరిగి ఒక్కో నియోజక వర్గానికి ముగ్గురు అభ్యర్థుల వంతున సిఫారసు చేసింది. కొన్ని నియోజక వర్గాలలో ముగ్గురుకు మించి అభ్యర్థులున్నారు; కాని వారిపేర్లు ప్యానల్‌లో చేర్చబడలేదు. ప్యానల్‌లో చేర్చబడిన అభ్యర్థులు, బ్రాకెట్‌లో వారికి వచ్చిన ఓట్లతోబాటు; ఇతర అభ్యర్థులు, వారికి వచ్చిన ఓట్లుకూడా దిగువ ఇస్తున్నాము. నెల్లూరు, వెంకటగిరి, రాపూరు నియోజక వర్గాలలో దరఖాస్తు దారులు ముగ్గురే అయినందున ఓటింగుకు రాలేదు; ఏకగ్రీవ నిర్ణయం జరిగింది. అడ్‌హాక్ కమిటీ సమావేశంలో సభ్యులచే ప్రతిపాదింపబడని దరఖాస్తుదారుల పేర్లు ఓటింగ్‌కి కూడా రాలేదు.

29 మంది అడ్‌హాక్ కమిటీ సభ్యుల్లో శ్రీ బి. టి. కె. యాచేంద్ర సమావేశానికి రాలేదు; ఎం. సుందరాచారి రాజీనామా యిచ్చారు. మిగిలిన 27 మంది హాజర య్యారు.

ప్యానల్ అభ్యర్థులు, ఇతర అభ్యర్థులు, ఓట్ల వివరం—

### నెల్లూరు నియోజకవర్గం

ఆనం వెంకటరెడ్డి
వెన్నెలకంటి రాఘవయ్య
ఎల్. బి. కృష్ణారెడ్డి

### రాపూరు

ఆనం సంజీవరెడ్డి
నువ్వుల వెంకటరత్నం నాయుడు
పెమ్మసాని వెంకటనరసింహ ప్రసాద్

### వెంకటగిరి

ఓరేపల్లి వెంకటసుబ్బయ్య
మేరిగ రామకృష్ణయ్య
బి. రమణయ్య

### కోవూరు

రేబాల దమయంతిదేవి (9)
వేమారెడ్డి వెంకురెడ్డి (6)
పెళ్లకూరు రామచంద్రారెడ్డి (5)

వముజాల వెంకటసుబ్బయ్య (2), డాక్టరు నరసింహులు నాయుడు (2), నల మోలు గోపాలకృష్ణయ్య (1), తుమ్మల చర్ల గోపాల కృష్ణయ్య (1).

### ఆత్మకూరు

డాక్టరు బి. సుందరరామిరెడ్డి (9)
టి. సి. కొండయ్య (7)
సామంతుల సుబ్బారెడ్డి (4)

గుండాల వెంకట రమణారెడ్డి (3) కె. శ్రీహరినాయుడు (2)

### గూడూరు

వేమారెడ్డి రామచంద్రారెడ్డి (17)
నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి (7)
ఎస్. బి. కృష్ణారెడ్డి (2)

సమితి అధ్యక్షుడు సి. సి. ఆర్. గోపాలరెడ్డి (1)

### సూళ్ళూరుపేట

దొడ్ల వీరస్వామి (10)
పిట్ల వెంకటసుబ్బయ్య (7)
కటారి మునుస్వామి (3)

అల్లం కృష్ణయ్య (3) డి. చెంగమ్మ (2), మేగ రామకృష్ణయ్య (1), మేదర పాక మునుస్వామి (1). ఇక్కడ కటారి మునుస్వామి, అల్లం కృష్ణయ్యగారలకు చెరి 3 ఓట్లురాగా, లాటరీలో మునుస్వామి ప్యానల్ అభ్యర్థి అయ్యారు.

### సర్వేపల్లి

ఆర్. దేవదానం (10)
కె. పోలయ్య (8)
మంగళగిరి నానాదాస్ (7)

నల్లగ దరఖాస్తుదారుడు బి. రంగయ్యకు 2 ఓట్లు వచ్చాయి.

### కావలి

గొట్టిపాటి సుబ్బానాయుడు (10)
గొట్టిపాటి కొండపనాయుడు (7)
దొడ్ల రామచంద్రారెడ్డి (6)

పి. రంగయ్య (3), నాయుడు వెంకయ్య (1).

### ఉదయగిరి

పి. చెంచురామయ్య (10)
కోవి రామయ్యచౌదరి (7)
ఎస్. ఆర్. అబ్దుల్ ఖాదర్ (3)

మహమ్మద్ ఇస్మాయిల్ (3), కాసిం వెంకటరమణమ్మ (2), పి. వెంకటసుబ్బారెడ్డి (1). ఇక్కడ అబ్దుల్ ఖాదర్‌కు, ఇస్మాయిల్‌కు సమానంగా ఓట్లురాగా, లాటరీలో అబ్దుల్ ఖాదర్ ప్యానల్‌లో వచ్చారు.

### ఆల్లూరు

బెజవాడ శ్రీనివాసులురెడ్డి (9)
బెజవాడ పాపిరెడ్డి (7)
రేబాల దశరథరామిరెడ్డి (6)

ఏనుగ సీతారామరెడ్డికి 5 ఓట్లు వచ్చాయి.

---

# ఒంగోలు అభ్యర్థులు

17 తేదీ ఉదయం 11 గంటలకు రంభముగా జరగాల్సిన అ.హా.కమిటీ సమావేశం మధ్యాహ్నం 3 కు వాయిదాపడి; అప్పటికీ సిగపట్లుసద్దుకు రాజీలుకుదరక రాత్రిదాకాసాగి పోటీల్తో సమాప్తమైంది. అ.హా.కమిటీ అధ్యక్షుడు శ్రీ మహమద్ ఖాసింసాహెబు, మాజీమంత్రి శ్రీ రొండా నారపరెడ్డికి సన్నిహితంగా వుండడం; రొండా, పిడతల ఒకవర్గంగా వ్యవహరించడం; మంత్రి చెంచురామానాయుడు ఒక్కరే ఒక వర్గంగా పోటీపడడం; నాయుడు ఒంగోలులో ఆంధ్రకేసరికోడలు అన్నపూర్ణమ్మ అభ్యర్థిత్వాన్ని బలపర్చడం; మోపర్తి పున్నయ్యచౌదరి రొండా నారపరెడ్డికి దూరంకావడం; గాదె వెంకటరెడ్డి రొండాతో ఒప్పందానికి రావడం; ప్రస్తుత శాసనసభ్యుడు చింతా రామచంద్రారెడ్డి ప్రసక్తి ఎక్కడా లేకపోవడం, చివివారు రొండాతో కలిసి పోటీచెయడం — యివీ సంక్షిప్త విశేషాలు. నిన్న హైదరాబాద్ హైకమాండ్ వారి దర్భారుకు నాయకులు కూడా దారివెంబడి హైదరాబాద్ చేరారు. వచ్చిటిండుకొదగిన సంగతులు చాలా వున్నాయిగాని యీ వారం స్థలంలేదు. టికెట్లకు అర్హులుగావిన అభ్యర్థులు, అ.హా. కమిటీలో ఓటింగు వివరాలివి. వీరిలో మొదటి మూడుపేర్లు ప్యానల్‌లో వెళ్లాయి.

### ఒంగోలు

రొండా నారపరెడ్డి 18
టంగుటూరు అన్నపూర్ణమ్మ 9
దావలి సంజీవరావు 2

ఎన్. సీతారామయ్య నాయుడికి ఒకే ఓటు వచ్చింది.

### సంతనూతలపాడు

ఆరేటి కోటయ్య 17
బి. సి. కేశవరావు 6
గి. బిక్షమయ్యదాసు 5

యం. వర్ధన్, యం. నాగయ్యకు చెరి ఒక ఓటు.

### అద్దంకి

దాసరి ప్రకాశం 16

మద్దన వెంకటేశ్వర్లు 6
మద్దన భాస్కరరావు 3

మోపర్తి పున్నయచౌదరి 2, బాచిన సుబ్బారావు 2, దండు రామకృష్ణారెడ్డి 1.

### పొదిలి

షేక్ గౌస్ మొహిద్దీన్ 13
కటూరు నారాయణస్వామి 11
షేక్ మస్తానవలి 1
కాసిం 1



సజ్జనుడు, వివాదరహితుడు అని పించుకొని ఇటీవల హఠాత్తుగా మరణించిన ఒంగోలు డి. ఆర్. ఓ. శ్రీ యం. శివాజీరావు

### దర్శి

దిరిశాల రాజగోపాలరెడ్డి 16
రావిపాటి మహానంద 10
సానికొమ్ము కోటిరెడ్డి 2

### మార్కాపురం

జంకె రామిరెడ్డి 14
వి. వి. నారాయణరెడ్డి 9
కందుల ఓబులరెడ్డి 5

షేక్ అబ్దుల్‌గనీసాహెబు 1, ఎ. ఎస్. ఆర్. గుప్త 1.

### గిద్దలూరు

పిడతల రంగారెడ్డి 21
ఇ. జానకిదేవి
కె. చౌదయ్య 1

### యర్రగొండపాళెం

ఎ. వి. సుబ్బారావు 12
కె. స్వరాజ్యలక్ష్మి 9
ఎ. బాలకోటిరెడ్డి 3

వి. రామానాయక్ 2, కె. కోటయ్య 1, ఇ. జానకిదేవి 1, యం. మల్లయ్య 1, డి. చలమారెడ్డి 1.

### పర్చూరు

గాదె వెంకటరెడ్డి 11
జాగర్లమూడి హరిప్రసాదరావు 9
కె. వెంకటేశ్వర్లు 4

వి. వెంకటేశ్వర్లు, పి. ఆనందరావు, డి. చెంచురామయ్య ప్యానల్లో లేరు.

### చీరాల

గుద్దంటి కోటయ్య 16
ప్రగడ కోటయ్య 12
మల్లవరం పిచ్చయ్య 1

వి. యోగీశ్వరరావుకు 1 ఓటు వచ్చింది; ప్యానల్‌లో లేడు.

### కందుకూరు

డా. చెంచురామానాయుడు 12
దివి పిచ్చయ్యచౌదరి 10
డాక్టరు ఎ. వెంకటేశ్వరరావు 7

మిట్టపల్లి రాధాకృష్ణయ్యకు 1 ఓటు, ప్యానల్‌లో లేడు.

### కొండపి

దివి కొండయ్యచౌదరి 11
బాగంటి కోటయ్య 6
యం. రామక్క 5

మిట్టపల్లి రాధాకృష్ణయ్య 3, నువ్వుల కోటయ్య 2, కొండపల్లి నాగేశ్వరరావు 2, కె. స్వరాజ్యలక్ష్మి 1.

### కనిగిరి

వి. రామసుబ్బారెడ్డి 13
వర్ధా వెంకయ్యనాయుడు 11

మౌలాసాహెబు 1, మీరాసాహెబు 1, యం. కోటయ్య 1, బి. కృష్ణమూర్తి 1.

---

## హైదరబాదు లేఖ

(మొదటిపేజీ తరువాయి)

కాగానేమంది కాదు. తరచి చూచినట్లయితే, కాంగ్రెసు వ్యవస్థ అయామువాలకు అతీతంగా జరిగిందనేది సందేహించవలసి వస్తున్నది. ఆయా ముఠాల వారి పత్రికలను ఆమోదించినప్పుడు ముఠాలను లేక ముఠా నాయకుల పలుకుబడిని విస్మరించినట్టు ఎలా అవుతుంది? బహుశా ముఠాలు ఇంకా బలపడ్డాయేమో? తాత్కాలికంగా ఈ ముఠాలన్నీ సహజీవన సూత్రాన్ని అవలంబిస్తూ వుండవచ్చును. హరిజనులను తప్పకుండా చేర్చుకోవాలని కోరిందేటప్పటికి ఒక జిల్లాలో ఒక భూస్వామి తన పాలేరును చేర్పించాడట. స్త్రీల విషయంలో కూడా కొందరు శాసనసభ్యులకు యితర పెత్తందార్లకు సన్నిహితులు, వారి భార్యలో లేక బంధువులో వున్నారు. ఒక్క చిత్తూరు జిల్లాలో మాత్రం నాయకత్వం తీవ్రమైన వ్యతిరేకతను యెదుర్కొనవలసి వచ్చింది. అక్కడ మాజీ ప్రతిపక్ష కాంగ్రెసువాదులను చేర్చుకొనకూడదని శ్రీ తిమ్మారెడ్డి గారు గట్టిగా పట్టుబట్టారు. తమ మాట రాదంటే సంస్థనుంచి వైదొలగుతామనికూడా బెదిరించారు. కాని ముఖ్యమంత్రి, శ్రీ ఇస్మాయిల్ కూడా దృఢమైన వైఖరినవలంబించి, రాజీనామా చేస్తే వెంటనే ఆమోదిస్తామని చెప్పవలసి వచ్చింది. బ్రహ్మానందరెడ్డి గారి అనుయాయుల్లో తిమ్మారెడ్డిగారొక్కరే ఇలాంటి వైఖరినవలంబించారు. మిగతా వారు వీలయినంతవరకు నాయకత్వం సౌజన్యంతో తమపని వెళ్ళదీసుకొనడంలోనే కిట్టుత వుందని తెలుసుకున్నారు.

కొత్తజిల్లా సంఘాల నిర్మాణంగూర్చి ఇంతగా వ్రాయవలసివచ్చింది ఎందుకంటే, కాంగ్రెసులో ఈ విధంగా అభ్యుదయ పథాన్ని, కులరహిత, ముఠారహిత పరిస్థితిని వాతావరణాన్ని సృష్టించాలన్న ప్రయత్నం అనుకున్నంతగా సాఫల్యం చెందడంలేదని చెప్పడానికే. కాంగ్రెసు అభ్యర్థుల ఎంపిక విషయంలోకూడా ఈ అస్తవ్యస్తమైన పరిస్థితి నాయకత్వాన్ని ఎదుర్కొంటున్నది. ఏ జిల్లానుండికూడా ఏకగ్రీవమైన పట్టిక ఇంతవరకు ప్రదేశ ఎన్నికల సంఘానికి అందలేదు. ప్రతి నియోజక వర్గానికి మూడేసిగొప్పున అభ్యర్థులను సూచించమని జిల్లా సంఘాలకు ఆదేశం. ఐతే తప్పకుండా మూడుపేర్లు పంపాలని లేదు. ఏకగ్రీవంగా ఒకే ఒక పేరునుకూడా ప్రతిపాదించవచ్చును. కొందరు ప్రముఖుల విషయంలోతప్ప ఇలా ఒకేఒక పేరు ఎక్కడినుండి రాలేదు. పైగా జిల్లాసంఘాల్లోని ముఠాలనుబట్టి పేర్ల ప్రతిపాదన జరిగింది. తెలంగాణాలో మాజీ ప్రజాసమితి వారిది– అందులో డాక్టర్ చెన్నారెడ్డిగారి కక్షిక ఒకటి, మరొకటి మాజీ సమైక్యతావాదులది, మరొకటి తటస్థులది ఇలా పేర్లు వచ్చాయి. వీటిలోనుండి తెలంగాణా ప్రాంతీయ ఎన్నికల సంఘం, ప్రదేశ ఎన్నికల సంఘం తమ సిఫార్సులను కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయంకోసం పంపవలసి వుంటుంది. ఇప్పుడున్న ధోరణిని బట్టిచూస్తే కనీసం 200 పేర్లను ఏకగ్రీవంగా నిర్ణయించి పంపుతామని ఇస్మాయిల్‌గారు చేసిన ప్రకటన కార్యరూపం దాల్చేట్టు కనిపించడంలేదు. చివరికి కేంద్ర ఎన్నికల సంఘమే – అంటే అంత్య విషయంలో ప్రధానమంత్రి – కాంగ్రెసు అధ్యక్షుడు, వీరిద్దరియుల నిర్ణయాలే స్థిరమై పోతాయని భావించవలసి వస్తున్నది.

---

## In the Court of District Munsif Alur.

O. S. 14 of 61 D. M. C. Adoni

E. P. No. 26 of 70

Kadagani Sanna Basappa —D. H.

Gowramma and others—J.Ds.

పై నెంబరుయందు వ్యతివాదులకు చెందిన షెడ్యూలుదాలా భూములను కోర్టువారు 23–2–72 తేదినాడు పుదయం 11 గంటల నుండి యాలం వేయుదురు. కావలసినవారు వచ్చి సవాలుచేయవచ్చును.

షెడ్యూలు: కర్నూలుజిల్లా, ఆలూరు తాలూకా, సిదరహాళు గ్రామానికిచెందిన భూముల వివరములు:

1. S. No. 82B Ac. 0-98 Tharm: Rs. 2-3-0, Kulam: 24, Kind: Sirkar Dry, H. C. 0.397
2. S. No. 81C, Ac. 2-68 Tharam: Rs. 2-10-0, Kind: Inam Dry, H. C. 1.084.

1. D. H. Valuation: Rs. 300 Amin's Valuation: Rs.450, Upset Price: Rs. 450.
2. D.H. Valuation: Rs. 1000 Amin's Valuation; Rs. 1200 Upset Price: Rs. 1200.

—O. PRHALLADA RAO,
Advocate for D. H.

---

## నర్సీపట్నం డి॥ ము॥ కోర్టులో

E. P. 634 of 71.O.S. 214 of 70

రెడ్డి చిన్నయ్య —డి. హో.

మొయ్యా కన్నయ్య వగైరా —జె.డి.ఆర్.

— వేలం ప్రకటన —

పై నెంబరు డిక్రిదాకి రాబట్టే నిమిత్తం 1-వ జె. డి. ఆర్. తాలూకు యీ దిగువ పుదహరించిన షెడ్యూలుదాఖలా స్థిరాస్తిని 24–2–72 తేదీన పైకోర్టువారియెదుట బహిరంగముగా వేలంవేయబడును. కావలసినవారు పటరుతేదీన పైకోర్టువారియెదుట హాజరై పాడుకోవచ్చును.

షెడ్యూలు: విశాఖపట్నంజిల్లా, నర్సీపట్నం తాలూకా, చెన్నభూపాలపట్నం గ్రామం తాలూకు మొయ్యా కన్నయ్యకు హక్కుభుక్తములుగలట్టిన్ని, సర్వే నెంబరు 33-2 లో య 2–57 టుగల దానిలో, య 1–00 భూమికి (మెరక భూమి) హద్దులు: [తూ] పోరంబోకు గెడ్డ [ద] మొయ్యా అప్పమ్మ గా. మెట్టుభూమి [ప] దువ్వనపోయిన అప్పన్న గా. మెట్టభూమి [ఉ] తాడి వెంకునాయుడు తాలూకు మెట్టుభూమి. డి హో. విలువ రూ. 1000 పేటా అమీను విలువ రూ. 1500 లు.

—ఎం. వి. రామారావు.
డిక్రీహోల్డరు అడ్వకేటు.

---

## In the Court of the District Munsiff of Kuppam.

O. E. P. No. 103 of 71

O. S. No. 127 of 68

G. S. Muniswamy Naidu —Decree Holder.

K. S. Narayanachari —J. Dr.

The immoveable property of the above J. D. has been ordered to be sold in Court auction on 7—3—72 in execution of the above decree and the intending bidders may take part in the auction sale and purchase the property.

—. Schedule of Property :— Chittoor Dt. Kuppam sub-registration district Three ankanams tiled house situate in the village of Mullur within the following boundaries: west. of Kadapallevalla Thimmala Reddy's house, East: of Nalla Reddy's house, South: of Karnam Lakshminarayaniah's house, North: of Baba Saheb's house.

—D. V. GOPAL RAO,
Advocate for D. H.

## అభ్యుదయ రైతుల 'మసూరి' యాత్ర



నెల్లూరు జిల్లా వ్యవసాయశాఖ ఆసక్తిదాయకమైన, ప్రయోజనకరమైన ఒక యాత్ర నిర్వహించింది. ఒక స్పెషల్ బస్సులో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన అభ్యుదయులైన యువ కర్షకుల నెక్కించుకొని ఇందుకూరుపేట సమితిలోని 'మసూరి' వరి క్షేత్రాలను చూపింది. పొలములో రైతులడిగిన అనేక ప్రశ్నలను, సందేహాలను వ్యవసాయ నిపుణుడు శ్రీ గోపాల కృష్ణ మూర్తి, డి. ఎ. ఒ. శ్రీ నారాయణ రావు ప్రభృతులు జవాబులిచ్చారు. గోపాలకృష్ణమూర్తిగారైతే పైరు మధ్యలో నిలబడి లఘు ప్రసంగాలు కూడా చేశారు. గుండ్లపాలెం 'మసూరి' క్షేత్రంలో రైతుల యాత్రా బృందమే పై చిత్రం.

యుద్ధాన్ని అవలీలగా గెల్చిన ఇందిరాగాంధీ మన దేశాన్ని సరైన పద్ధతిలో శాంతి నిర్మాణంలో నడపగలదా? ప్రతిపక్షాల గట్టి సంఘటన అనే బలం ఆమెకు లేనప్పుడు, బలంగా వుండే తన పార్టీ ఆమె ఎందుకని దిట్టం చేసుకుంటుంది? అవసరమేమున్నది?

తమిళనాడులో మాత్రం కామరాజ్‌తో సహా కలిసివస్తే, ఇతర పార్టీలతో కలిసి ద్రవిడమున్నేత్ర కజగం పరిపాలనను ఇందిరా కాంగ్రెస్‌పార్టీ ఎదిరించే స్థితి వస్తున్నది. కజగం నెప్పుడీ కారణం.

కేరళలో కమ్యూనిస్టులతో కలిసిన వామపక్ష బలగం బలపడే సరికి ఇందిరా కాంగ్రెస్ పార్టీ ఆ ప్రభుత్వంలోకే చేర వలసింది.

పశ్చిమబంగాళంలో మార్క్సిస్టులింకా ప్రభావం కలవారుగా వున్నారు గనకనే కమ్యూనిస్టులను ఇందిరా కాంగ్రెస్ దగ్గరకు పిలుస్తున్నది.

ఈ పాఠాలు వామపక్షాలు నేర్చుకుంటున్నవా?

చివరకు ఒక పద్ధతి ఎక్కడా సవ్యంగా రూపొందకపోతే మన పార్లమెంటరీ విధానం చెక్కుచెదరకుండా వుంటగానే, మనచేత డ్రిల్ చేయించే మొనగాడో, మొనగత్తెయో ఎవరో ఒకరు ఎక్కడనుండో రారా? అని కొందరు విమర్శకులు ప్రశ్నిస్తున్నారు.

ఏమో? ఎవరు చెప్పగలరు?

---

వీర రక్త కాసారంలో
విజయ పద్మం మొలచిన రోజు
నవమాసాల బరువు వాలగి
నవరాజ్యం పుట్టిన రోజు.

---

### గుంటూరు అ॥ డి॥ ము॥ కోర్టులో
**O. S. 998/71**

మహబూబ్ బాషా —వాది

షేక్ హుస్సేన్‌సాహెబ్ —ప్రతివాది

షేక్ హుస్సేన్‌సాహెబ్ (తండ్రి బాని సాహెబ్) గారు, మైనరు, గవర్నమెంటు హాస్పిటల్ వద్ద, పాతమాచెర్ల, మాచెర్ల

ఈ నెంబరు వాదిపేకటికి ప్రతివాది 6-7-68 తేదిన 1400-00 రూపాయలుకు వ్రాయించియిచ్చిన ప్రామిసరి నోటునుబట్టి పైనెంబరు దావాదాఖలు చేయగా ప్రతివాదికి ఎన్నివర్యాయములు దావానోటీసులు చేసి నప్పటికి జారీకానందున పత్రికా ప్రకటన మూలంగా 31-1-72 తేదికి వాయిదా వేసినారు. కనుక ప్రతివాది తనకుగల ఆక్షేపణలను సదరు వాయిదానాడు పగలు 11 గంటలకు పైకోర్టువారియెదుట హాజరై తెలుపుకొన వలెను. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియచేయడమైనది.

—యడ్లపల్లి సీతారామయ్య,
వాదితరపు అడ్వకేటు.

---

# శివారెడ్డి పద్యాలు

### యుద్ధనిధి

అర్థరేతిరికాడ అయ్యోర్ని నన్నార్ని
పలకరిస్తె వట్టి పామరణ్ణి
పాయ్యి తలపుదెంచ పొరపాటుండాను
పాతికొండ కవికి వశిషిమెంటు!

కొంపదీసినాడు కోవూరు ఏ డీ వో
కొసరి కొసరి మనసు కుదుటపల్లి
తప్పటడుగువేశ తప్పిందుకోలేక
నోటిగుండగూళ మాటలార!

పాటలల్లుతాను పద్యాలు రాస్తాను
రాయమంటె సమితి రాజుగారు!
అంతెగాని డబ్బులడిగి లాభంలేదు
యుద్ధనిధికి కోపమెద్దుస్వామి!

లప్పునప్పు చేతికందించె దాతుంటె,
అవసరానికింత ఆదుకుంటె
అడగబల్ల యీణ్ణి అధికార్లు తామొచ్చి
కోసుకిస్క డబ్బు కొసరబల్ల!

బోలెడంతమంది భూస్వాములున్నారు
పూరింద సగము వున్నవాళ్లె
లాకియర్లె కొనకు నాకొంపలూపారు
కానివార్లు పాత కష్మదార్లు!

దెబ్బలాడుతాను దేశమ్ముకోసంగ
అనువలొద్దుతాను అక్కఱయితె,
కాదనేదిలేదు కష్టాలు నూరున్న
మంది యుద్ధనిధికి ముందుపోతి;

### కోవూరు నియోజకవర్గం

కలిసి కొత్తపాత కాంగ్రేసువర్గాలు
అక్కసంతొ మూడు ముక్కలయ్యె
ఒంఠ్య దొరకనానికర్డీలుబంపారు
సీట్లకొఱకు కదరు సీలువేసి!

ముగ్గురొకచొ కవిసి, మొహరేసికాంగ్రేసు
ముద్రగొడితె, కళ్ళుమూసుకోని
పదము ముందుకేస్త పద్యాలుగుప్పిస్త
కీసకొచ్చి వోట్ల కిస్పబోస్త!

కుమ్ములాడ మెద్ది ఎమ్మెల్లె సీట్లగ్గ
ప్రాకులాట చెప్ప పదపకొఱకు
ఇందిరమ్మమాయ గాంధిచేసినతంతు
తెంపుకేసిరాక తేరపోక

ఒడుదుడుకు రాజకీయము
చెడుబుద్ధులు, ప్రతిదిగ్గాపు సిస్టముతండ్రి!
దడబుట్టగుండె ముందుకు
అడుగేశెదెట్టి? కలము ఆపేదెట్టా?

### భట్టుమూర్తి వర్ధంతి

పతిశల్లొజూవ పరవాల కవిరాజ
మౌళి భట్టుమూర్తి మాన్యపేర
సార్థకమ్ము డబ్బు వర్ధంతిజరిపారు
కోరి టౌనుహాల్లొ క్రొత్తకోడి!

అగరు ధూపమేసి అమృతమ్ముబోత్తింది
పాయసంబొముంది పాలకోవ
విందుపెట్టి కలము సందించె మావాడు
భట్టుమూర్తి తెలుగు భాగ్యరాశి!

### సుందరాచారి

కాంగిరేసుపార్టి కార్యదర్శిత్వమ్ము
త్రోసివుచ్చినాడు తుక్కుక్రింద
అంచనేసి సుందరాచారి యీ కాల
పోడుగాడు వాని పోకడేరు!

తోక రూకవుంటె లోకంలో రాణింపు,
చదువులెంతవున్న సార్థకంల
విద్యె విద్యలయ్యు అయ్య! యీమాత్రమ్ము
తెలుసుకోకపోతె వెలితిగాదె?

---

### వారం...వారం
(3 వ పేజీకొరవ)

చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకోవడం కాంగ్రెస్‌పార్టీ సాంప్రదాయం. ముసుపు నెహ్రూ పేరుచెప్పి వోట్లపండుగ జరుపుకునేవారు. ఇప్పుడిందిరాగాంధీపేరు, అంతే భేదం. అడ్‌హాకీయులను అభ్యర్థులను వలకరించే దిక్కులేకున్నా, ఆ చల్లని తల్లిపేరు చెప్పుకుని వోట్లను కొట్టుకపోతారు.

ఇది సోషలిస్టు చైతన్యంతో కూడిన రాజకీయమా? ఈ మాట అడిగేదెక్కడి? కాంగ్రెస్‌పార్టీ లోపల యంగ్‌టర్కులు తాము నిల్చివుండే విధానం ఆలోచిస్తున్నారు. తమలోతామూ ఇప్పుడు కలహిస్తున్నారు. ఇంకెవ్వరు తిరుగుబాటు చేయలేదు. యూత్ కాంగ్రెస్ రాష్ట్రాలలో కాస్తఆర్భాటం చేసినా కేంద్రాన దానికేమీ శక్తిలేదు.

సోషలిస్ట్, మార్క్సిస్ట్ తదితర పార్టీల అభ్యర్థులు సోషలిస్ట్ చైతన్యం అంటేఏమిటో తెలియని నామ్‌కేవాస్తే లేనివారి చేతుల్లో ఓడిపోతారు; ఆ నామ్‌కేవాస్తే లేని చక్రవర్తుల పార్టీని కమ్యూనిస్టులు బలపరుస్తారు, లేదా కొన్ని తావులలో వారికి ఆదరాన్ని అధికం చేస్తారు తమ ప్రభావాన్ని కలిపి!

సోషలిజం మన దేశంలో ఎన్ని వంకరలు తిరిగిందో చూడండి.

' ' '

రష్యాతో పొత్తు తాత్వికమా, రాజ్యకీయమా? అని ప్రస్తావించి మరొక చర్చలో పడిపోయినాము. ఈ విషయం స్పష్టంగాక పోతే, మన రెండు దేశాల స్నేహం వర్ధిల్లడానికి ఎంతో అవసరం.

తాత్వికంగా మన విశిష్టతను రష్యా ఆదరించి, ఆ రంగాన మనకూ వారికీ పేచీ లేకుండా పోవలెను. అందుకనుగుణంగా కమ్యూనిస్టుపార్టీ నడుచుకోవలెను. అది జరిగిననాడు రాజకీయంగా మన రెండు దేశాల సన్నిహితత్వం సుసంపన్నంగా వుంటుంది. ఉత్తుత్త సహజీవనం సుడాన్‌లో వలె, అరబ్ రిపబ్లిక్ (ఈజిప్టు)లో వలె, లిబియాలోవలె ఎప్పుడో ఒకనాడు ఎగిరిపోతుంది. అది అన్యాయం, క్రూరం, ఘోరం. అట్టి పరిస్థితి ఎన్నటికీ మనకు వద్దనేవద్దు. దృక్పథంలో భేదాలు చాల ఎక్కువగావుండి, సహజీవనం పేరటనెరపే బాంధవ్యం నమ్మరానిది. దృక్పథంలో ఒకరికొకరు చాలవరకు ఒద్దికగావుండి స్నేహంచేస్తే, ఆమైత్రి స్థిరంగావుండే అవకాశం వున్నది.

ప్రపంచానికి ఇది కొత్త సమస్య. మనమే ఇందులో దారి చూపవలెను. సోషలిస్టు చైతన్యం - దాని నెదిరించే స్వతంత్ర పార్టీవంటి చిత్తశుద్ధిగల దృక్పథం దేశంలో పోటీపడి సోషలిస్టు చైతన్యాన్ని అశేష ప్రజానీకం అభిమానించిననాడు మనకు ఎక్కడలేని బలం వస్తుంది. అప్పుడు రష్యాతో మనం ఒక స్థాయిలో మాట్లాడ గలుగుదుము.

ఇవన్నీ ఒకదాని కొకటి సంబంధించిన సమస్యలు. ఈ వ్యవహారంలో దేశంలోని పెద్దపార్టీ ధోరణి అర్థం కావడంలేదు— కొన్ని శాసనాల ద్వారా సంపన్నుల శక్తిని తరిగింప చేసేవరకు అది అర్థమవుతున్నది, అది మినహా మరేమీ గోచరం కావడం లేదు. చిన్న పార్టీలు అడుగులేని ముంతలైనవి. అన్నీ కలిస్తే అడుగు ఏర్పడుతుంది కాని క్రియలో అది కన్పించదు. ఇవేటి లేనపుడు స్వతంత్రపార్టీ చేసేది ఏముంటుంది? జనసంఘం, ముస్లింలీగ్ వంటివి ఏ విధంగా రూపురేఖలు దిద్దుకుంటవి? అంతా అగమ్య గోచరం.

---

### అమెరికా లేఖ
(4 వ పేజీకొరవ)

బంగ్లాదేశ్‌లో జరిగిన మారణహోమం, ఆ దేశీయులు కాందిశీకులుగా ఇళ్ళు వాకిళ్ళు వదలుకుని వెళ్ళిపోవడం-ఈ స్థితి గతులు మనకన్నా ఎక్కువగా వారికే తెలుసు. మేము 30 రోజులు అమెరికాలో గడిపితే, కాందిశీకుల సమస్యనగూర్చి వ్రాయని పత్రిక, ప్రదర్శించని టెలివిజన్ కార్యక్రమం లేవంటే అతిశయోక్తికాదు. మానవతా దృక్పథంతో-చివరికి తమ ప్రభుత్వాన్నైనా నిర్మొహమాటంగా - విమర్శిస్తారు; కిరాతక చర్యలను నిశితంగా ఖండిస్తారు. వియత్నాంలో నిక్సన్ విధానం తప్పుం విమర్శించడానికి వారు జంకరు. అమెరికన్ పోస్టు, న్యూయార్క్ టైమ్సులాంటి ప్రముఖ పత్రికలు ఇండియాను సమర్థిస్తూ, నిక్సన్‌ను విమర్శిస్తూ సంపాదకీయాలు వ్రాశాయి.

మేము అమెరికావదలి వచ్చిన తర్వాత మామిత్రుడు షెర్‌బర్ట్ వ్రాసిన ఈలేఖతోక అమెరికన్ ప్రజానీకం అభిప్రాయానికి ప్రతిబింబం. షెర్‌బర్ట్ ఇండియాలో 17ఏండ్లు వుద్యోగరీత్యా వుండినవాడు. మన నాయకులు, జర్నలిస్టులు, సాంఘిక సేవకులు చాలామంది ఆయనకు సన్నిహితంగా తెలుసు.

అమెరికా ప్రభుత్వం మనమీద కారాలు మిరియాలు నూరవచ్చునుగాని, అమెరికన్ ప్రజలకు మనపట్ల అంతులేని అభిమానం, సానుభూతి.

---

### బాంగ్లాదేశ్
( 4వ పేజీకొరవ )

భారతీయ వీర మరణ
ప్రతిజ్ఞలు చెల్లిన రోజు
వీరమాతలై వీరపత్నులై
భారతాంగనలు వెలసిన రోజు॥
ఒక్కకోటి నిరాశ్రయుల
మొక్కుబళ్ళు తీరిన రోజు
రక్కసి నెత్తుటి జల్లులు
ఒక్కసారి ఆగిన రోజు॥
ప్రళయకాల దీర్ఘరాత్రి
బల్సిన తెలవారిన రోజు
ఒక్కలక్ష గ్రద్దగూబలు
దిక్కుపడిన వెలుతురు రోజు॥

---

### విశాఖపట్నం
### ప్రి॥ డి॥ ము॥ కోర్టులో
**O.S. 95 of 68 E.P. 79 of 71**

నరసింహపాడి —డి. హో.

సూరిశెట్టిసన్యాసినాయుడువగైరా-జె.డి.లు

ఈ నెంబరు అమలు వారెంటు పైకము వసూలుగాను 1వ జడ్జిమెంటు డెటరు తాలూకు విశాఖపట్నం మునిసిపాల్టీలో చేరిన అక్కయ్యపాలెంలోవున్న యీ దిగువ హద్దుల మధ్యస్తమయ్యి పెంకుటియిల్లును పై కోర్టు యెదుట 1-3-72 తేదీ పగలు 11 గంటలకు వేలంవేయుదురు. కావలసిన వారు పాడుకొన వచ్చును.

(తూ): పబ్లిక్ సందు. (ప) మాదేటిఅప్పలనాయుడు వగైరాల యిళ్లు. (ద): పబ్లిక్ వీధి (ఉ): మాదేటిసూరినాయుడు వగైరాల యిళ్లు. డి.హో. వ్యాల్యూ. రూ.30,000/-

—ఐ. రామచంద్రరావు.
డి. హో. అడ్వకేటు

---

### చీరాల డి॥ ము॥ కోర్టులో
**O. S. 33 of 71**

కొంచేటి వెంకట నరసయ్యా కూనాగ వెంకటేశ్వర రావు అండు కో వారి Presented by Managing Partner కొంచేటివెంకటనరసయ్య —వాది.

చిన్నసుబ్బారావు వగైరా —ప్రతివాదులు.

1. చిన్న సుబ్బారావు S/o గురవయ్య.
3. చిన్న వెంకటేశ్వర్లు S/o గురవయ్య.

సా॥ గార్లపేట, కనిగిరి D M C

పై నంబరుదావాలోమీకు ఎన్ని పర్యాయములు దావాసమన్లు పంపిననూ మీరు బుద్ధిపూర్వకముగా evade చేయుచున్నందున పబ్‌సర్వీసునిమిత్తం యీ పత్రికేషను ద్వారా 25-1-72 కు వాయిదా వేసినారు గనుక మీరు ఆక్షేపణలున్న యెడల ఆ రోజు తెలుపుకొన వలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

—నోరి సుబ్రహ్మణ్య శాస్త్రి.
అడ్వకేటు.

---

పసిరికలు-
-కామెర్లు
భయపడపనిలేదు
డాక్టర్ సి. రామయ్యంగార్
రంగనాయకులపేట - నెల్లూరు.

### అమలాపురం
### ప్రి. డి. ము. కోర్టులో

O. S. 130/66 E. P. 51/70

వడ్డగిరి కర్ణాలికామాణి —డి. హో.
అదలా గంగాదేవి w/o బాబురావు
ప్రస్తుతం కొర్లపాటివారిపాలెం
—జె.డ. జె. డి.

పైనెంబరు 8వ జే.డి.కి నోటీసునిమిత్తం 24-1-72 తేదికి వాయిదా అయివున్నది. సదరు తేదిన పైకోర్టువారి సముఖాన 10-30 గంటలకు హాజరుకావలెను. లేనియెడల ఏకపక్షముగా తీర్మానించబడును.

—ఎం. ఎ. విశ్వేశ్వరరావు,
డి. హో. అడ్వకేటు.

### రేపల్లె డి॥ ము॥ కోర్టులో

S. C. 405/71.

కొప్పు పూడి వీరరాఘవయ్య —వాది.
నన్నపాగ మస్తాన్ —ప్రతివాది.

To

నన్నపాగ మస్తాన్ S/O వీరయ్య,
కొనపాలెం మాదిగపల్లి

వాది దావాపాంశరీనోటుబాకీ వసూలు నిమిత్తం నీమీద పైకోర్టులో దావావేయగా నీకు నోటీసు నిమిత్తం 28-1-72 తేదికి వాయిదావేయబడియున్నది. గాన సదరు తేది వుదయం 11 గంటలకు పైకోర్టులో హాజరుకావలయును. లేనియెడల యెక్సు పార్టిగా తీర్మానము చేయబడునని తెలియ చేయడమైనది.

—వై. జి. ప్రసాదరావు.
వాదితరపుఅడ్వకేటు.

### కడప డి. ము. కోర్టులో

E.P. 294 of 70 O. S. 107 of 67
K. Narayana Reddy
—Petitioner (D.H.)
M. Somanna having died his L. Rs. wife M. Radakka and others, —Respondents(J Ds.)

— ప్రకటన —

ఈక్రింద వివరించిన ఆస్తిని పైకోర్టులో 14-2-72 తేదిన యాలం వేయబడును. సవాలుదార్లు వచ్చి సవాలు చేయవచ్చును.

— షెడ్యూలు —

పులివెందుల తాలూకా అచ్చవెల్లిగ్రామం పొలంలో, 1. సర్కారుఖుష్కి య 2-92 ట్లు తరం రూ. 1-25 లు.

2. డిటో 103 య 2-45 ట్లు తరం: రూ. 1-25 లు.

—జి. రాఘవేంద్రరావు, అడ్వకేటు.

### కడప డి. ము. కోర్టులో

E P No. 124/71

O. S. No. 343/68

M/s. మునగా శేషాచలమయ్యశెట్టి వెంకటరంగయ్యశెట్టి రిజిష్టర్డుఫరమ్ కడప రెప్రజెంటెడ్ బై పార్టనర్ ము. సుబ్బమ్మ —పిటీషనరు.
1. నీలం వీరారెడ్డి 2. నీలం వెంకటరెడ్డి
—రెస్పాండెంట్లు

పై నెంబరు గోని 2-వ రెస్పాండెంటు యొక్క యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని 6-3-72 తేదిన పగలు 11 గంటలకు బహిరంగముగా కోర్టువారియెదుట యాలంవేయబడును. సవాలుదార్లు ఎవరైనను సవాలుచేయవచ్చును.

షెడ్యూలు:

కడప డిస్ట్రిక్టు, కడప సబ్ డిస్ట్రిక్టులో చేరిన చెన్నూరుగ్రామ పొలంలోని నెంబరు వాటి వివరం:

1. సర్కారు తరి స. నెం. 132/3 రు య 1-15 సెంట్లు తరం రు. 10-67 లు
క్రయం రు. 2000/-.

2. సర్కారుఖుష్కి స.నెం. 13/ఎ(7) య 0-26 సెంట్లు తరం రూ. 1-53 లు
క్రయం రు. 1000/-.

—పి. సీతారామయ్య,
పిటీషనరు అడ్వకేటు.

# చిత్ర జగత్

కాలమిస్టు బ్రహ్మానందరావు

## ★ ముఖ్యమంత్రి పూలమాల 32 వేలకు సావిత్రి పాడింది- మరి భయమెందుకు?
## ★ బడానటులెవ్వరూ నోరుమెదపలేదు!
## ★ చలం అదృష్టవంతుడేగాదు- ఆదర్శప్రాయుడుకూడా అయ్యాడు!



శెభాష్ సావిత్రి!

### సవేరాలో ముఖ్యమంత్రి

దక్షిణ భారత హిందీ ప్రచార సభ స్నాతకోపన్యాసం యిచ్చేందుకు ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావు మద్రాసు వచ్చారు. ఆ మర్నాడు న్యూవుడ్‌లాండ్స్ హోటల్లో ఎన్. టి. ఆర్. టీపార్టి ఏర్పాటు చేశారు. ఆ మర్నాడు నాగేశ్వరరావు నిర్మాతలు సవేరా హోటల్లో విందు ఏర్పాటు చేశారు.

పెద్ద నిర్మాతలంతా కలసి ఏర్పాటు చేసిన విందు కాబట్టి, ముఖ్యమంత్రికి జరిగే మర్యాద కాబట్టి, వచ్చింది దేశరక్షణనిధి సేకరణ ఏర్పాట్లకు కాబట్టి ఎన్. టి. ఆర్, ఆయన నిర్మాతలు; ఎం. జి. ఆర్; యితర తెలుగు నటీనటులంతా కళకళలాడుతూ వచ్చారు.

భోజనాలు ముగిందినతర్వాత ఎ.ఎల్. శ్రీనివాసన్ అధ్యక్షతన చిన్న ఉపన్యాసం జరిగింది. రక్షణనిధి సేకరణకై సినిమా వారంతా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు.

ముఖ్యమంత్రికి వేసిన పూలమాలను ఎ. ఎల్. శ్రీనివాసన్ వేలంపాడారు. అంత మంది బడా నటీనటులుండగా కేవలం సావిత్రి ఎం. జి. ఆర్. మాత్రమే వేలం పాటలో పాల్గొన్నారు. అప్పుడప్పుడు ఎ. ఎల్. ఎస్, జయలలితనుచూచి పాడమని అడిగారుకూడా. కాని ఆమె చిరునవ్వుతో సమాధానం చెప్పింది.

ఎవరూ నోరు మెదపక పోయేసరికి ఎం. జి. ఆర్. పాటను పెంచటమూ, సావిత్రి అంతకన్నా ఎక్కువ పాడటమూ జరిగింది. చివరికి ముప్పయిరెండువేల రూపాయలకు సావిత్రి కొట్టేసింది. అంతా చప్పట్లు కొట్టారు!

అంతవరకూ బాగానేవుంది. కాని ఎం. జి. ఆర్. మీద పోటీ వద్దందుకు ఆయనకు కోపం వచ్చిందేమోననే సందేహం సావిత్రికి కలిగింది. మైకుతీసుకుని "పెద్దవారితో పోటీకి వచ్చాను. మన్నించాలి. రక్షణనిధికి కదా అని పోటీ పెంచాను." అని ఎం. జి. ఆర్. కు క్షమాపణ చెప్పుకుంది! ఎందుకు అంతగా భయపడాల్సివచ్చిందో ఇతరులకు తెలియకపోవచ్చు. ఆమెకు తెలుసు!

అయితే ఎం. జి. ఆర్. అంతకన్నా తెలివిగలవాడు కాబట్టి, ఆయనా మైక్ దగ్గరకు వచ్చి 'ఇందులో నేను అన్యథాతలచేదేముంది. ఎవరూ పాటలో పాల్గొనక పోవటంతో ఉత్సాహం యివ్వాలని, పాట పెంచాలని, పెంచితే ఎక్కువ మొత్తం రక్షణనిధికి వస్తుందనే ఉద్దేశ్యంతోనే నేను పాల్గొన్నాను' అని చెప్పేసి కూర్చున్నారు.

నిర్మాత మధుసూదనరావుగారు వందన సమర్పణచేస్తూ "ముఖ్యమంత్రికి, హైదరాబాద్‌లో ఈనెల 14 తేదిన రెండు లక్షల రూపాయలకు తక్కువ కాకుండా రక్షణనిధికి వసూలుచేసి యిస్తామని వాగ్దానం చేశాం. (ఈ 4వ తేదీ కార్యక్రమం ఇందిరా గాంధీ పర్యటనవల్ల ఆగిపోయిందని తెలిసింది. కాని ఇందిరాగాంధీకూడా ఆంధ్రదేశ పర్యటనను యిప్పుడు రద్దుచేసుకుంది.) మన నటీనటులంతా అక్కడకువచ్చి వారి వారి విరాళాలను అందచేస్తారు.

"దసరాబుల్లోడు" హైదరాబాద్‌లో సంవత్సరం పాటుగునా ప్రదర్శించబడుతూనేవుంది. ఆ సందర్భంగా రాజేంద్రప్రసాద్ అక్కడొక ఫంక్షన్ ఏర్పాటుచేసి, మద్రాసునుంచి నటీనటులందరినీ తీసుకు వెళ్లాలనుకున్నారు. కాని యిప్పుడున్న అత్యవసర పరిస్థితి దృష్ట్యా ఆ కార్యక్రమాన్ని రద్దు చేసుకుని, దానికిగాను ఖర్చుచేసే ముప్పయివేల రూపాయలను రక్షణనిధికై ముఖ్యమంత్రికి సమర్పించేందుకు నిర్ణయించుకున్నారు." అన్నారు.

నటుడు చలం 'బుల్లెమ్మ - బుల్లోడు' చిత్రం మొదటిరోజు మొదటిఆట వసూళ్లను ముఖ్యమంత్రికి రక్షణనిధికై సమర్పిస్తున్నారు. ఈ ఆటకు ఆంధ్రప్రభుత్వం వినోదపన్నురద్దుచేస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారు.

### బుల్లెమ్మ - బుల్లోడు

చలం అదృష్టవంతుడు. నిర్మాతగా ఏ చిత్రం తీసినా ఏదో ఒక వెరైటీ వుంటుంది. డబ్బు వస్తోంది. ఈ 'బుల్లెమ్మ-బుల్లోడు' చిత్రంలో 'రాముడు-భీముడు' ఛాయలు మొదట్లో కనిపించినా, తర్వాత కథ కొత్త మలుపులు తిరిగింది. ఇంటర్వెల్ వరకూ హీరోయిన్ లేకుండా కథను ఇంటరెస్టింగ్‌గా తీసుకెళ్ళినకొత్తదర్శకుడునాగాంజనేయుల్ని అభినందించాలి. విజయలలిత అసభ్యంగా కాకుండా ఈ చిత్రంలో సెక్సీగావుంది. సంగీతంకూడా బాగుంది. మొత్తానికి కుటుంబ సమేతంగా, నిరాక్షేపణీయంగా చూడదగ్గ చిత్రం.

### చలం విరాళం

'బుల్లెమ్మ-బుల్లోడు' మొదటిఆట వసూళ్ళను రక్షణనిధికి యివ్వటంతో చలం ఆగి

—కొరవ 9 వ పేజిలో

# నెఫ్జా పోటీలకు మంచి నాటకాలు రాలేదు-

### ప్రారంభోత్సవం

'నెఫ్జా' నాటకకళాపరిషత్ సప్తమ వార్షికోత్సవ పోటీలు నెల్లూరు టౌనుహాల్లో జనవరి 9 నుంచి 13 వరకు జరిగాయి. నెల్లూరు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వి. శ్రీకాంతరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. సినిమా నటీనటులు హరనాథ్, అల్లురామలింగయ్య, రోజారమణి, ప్రసన్నరాణి వేదిక నలంకరించారు. ఉపన్యాసాలు యథాప్రకారం జరిగాయి. అల్లు రామలింగయ్యను సినిమా డైలాగులు చెప్పమని ప్రేక్షకులు ఒకటేగోల! ఎటువంటిగ్ అడుగుతారని ఆయనకు తెలుసు. కాబట్టి రెడీగానే ఉన్నట్టు ఆయన 'భాగ్యవంతుడు' చిత్రంలోని తన పోర్షన్ చెప్పేశాడు. ప్రేక్షకులు ఆనందించారు. రోజారమణి చిన్న పిల్ల కాబట్టి ఉపన్యాసాలకు అలవడలేదు కాబట్టి వినమ్రతగా నమస్కారం పెట్టేసి కూచుంది. ప్రసన్నరాణి విపరీతంగా అలంకరించుకుని వచ్చేసరికి ప్రేక్షకులు ఆనందంలోనో, అల్లరిచేద్దామనో ఈలలు వేశారు అయినా ఆ అమ్మాయి భయపడకుండానే నమస్కారం పెట్టి కూర్చొంది.

ఈ కార్యక్రమంఅంతాఅయిన తర్వాత ప్రదర్శనలు ప్రారంభమైనాయి. అయిదు రోజులు నిర్విఘ్నంగా జరిగిన ప్రదర్శనా ఫలితాలను ఈక్రింద ప్రచురిస్తున్నాం.

### బహుమతుల ప్రదానోత్సవం

నెల్లూరు డి. ఐ. జి. ఆఫ్ పోలీసు శ్రీ ఆర్. కె. మునుస్వామిగారి అధ్యక్షతన సినిమా హీరో శోభన్‌బాబు బహుమతుల నందించారు. ఈ ఉత్సవానికి హాస్యనటుడు కె. వి. చలం, ఆంధ్ర పత్రిక సినిమా విలేఖరి శ్రీనివాస్‌కూడా మద్రాసునుంచి వచ్చారు. శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి, డాక్టర్ మధుసూదనశాస్త్రి ప్రసంగించారు.

> **ఒక లఘు సమీక్ష**
> బ్రహ్మానందరావు

శోభన్‌బాబు మాట్లాడుతూ 'నెఫ్జా' వారు తమకు ఒక షీల్డును బహూకరించవలసిందిగా ఇదివరకు కోరారని, అయితే తాను దానిని ఇచ్చేముందు, లానొక ఉత్తమ నటుడుగా రుజువుచేసుకోవాలని అన్నానని, ఇప్పుడు 'తాసిల్దారు గారి అమ్మాయి' చిత్రంలో ద్విపాత్రాభినయంచేసి, మీ అందరిచేత ఉత్తమ నటుడనిపించుకున్న తర్వాత నే ఈ షీల్డు నిస్తున్నానని-అయితే అది తన పేరునకాక, అకస్మాత్తుగా తనను వీడిపోయిన తన సోదరి పేరిట యివ్వవలసిందిగా కార్యకర్తలను కోరానని అన్నారు.

శోభన్‌బాబు చాలా 'సోబర్'గా మాట్లాడాడు. అతనిలోని నమ్రత, వినయత, మంచితనం చాలామందికి ఆకర్షణ్ణీ చేశాయి. ఆ రోజు ఆయన ఉపన్యాసంలోకూడా అదే ధ్వనించింది.



నెఫ్జా బహుమతి ప్రదానోత్సవంలో నటుడు శోభన్‌బాబు, డి. ఐ. జి. శ్రీ మునుస్వామి, నటుడు కె. వి. చలం, డాక్టరు పి. మధుసూదనశాస్త్రి, సంగీత దర్శకుడు శ్రీ బి. గోపాలం, నెఫ్జా అధ్యక్షుడు శ్రీ డి. కన్నయ్య.

కె. వి. చలం కాసేపు అందర్నీ నవ్వించాడు.

### మంచి నాటకాలు లేవు

ఈ అయిదు రోజులు నాటిక_నాటకోత్సవాలను చూచిన తర్వాత మంచి నాటకాలు

—కొరవ 9 వ పేజిలో

## రక్షణ నిధికి నిర్బంధ వసూళ్లా?

# జిల్లా లక్ష్యం 20 లక్షలు-ఇప్పటికివసూలు 6 లక్షలు

యుద్ధానికి ముందుకాని, యుద్ధం జరుగుతున్నప్పుడుకాని దిక్కు మొక్కు లేదు; యుద్ధం ఆగిపోయి, శాంతి నెలకొంటున్న ఈ సమయంలో మాత్రం దేశరక్షణనిధి అంటూ ప్రభుత్వం ప్రజలమీద విరుచుకపడుతున్నది. ప్రతిజిల్లాకు ఇంత మొత్తమని నిర్ణయించిందట; కలెక్టర్లను వసూలు చేయమన్నది; వాళ్లు తమ యంత్రాంగాన్ని పూర్తిగా ప్రజలమీదకు దాడిచేయిస్తున్నారు. యుద్ధం జరుగుతుంటే, లేక ఆ వాతావరణమన్నా వుంటే ప్రజల్లో ఉత్సాహ ఉద్వేగాలు వుండివుండేవి; వసూలు చేసేవారివని సులభతరమైవుండేవి. కాని ప్రజల్లో ఇప్పుడు ఆ వూపులేదు; అందువల్ల రక్షణనిధికి ఇవ్వడమంటే బలవంతంగా, నిర్బంధంగా, పొడువడలేక ఇచ్చినట్టుగా వుంది. పైగా వసూలు చేస్తున్నది ఒక్కరు కాదు, ఇద్దరుకాదు- వందలమంది అన్ని శాఖలకు చెందిన ఉద్యోగులు, చిన్నవాళ్లు మొదలు పెద్దవాళ్లవరకు ప్రజలను పీడిస్తున్నారు, బాధిస్తున్నారు. ఒక్కరికైతే ఇవ్వవచ్చు, ఇద్దరికైనా ఇవ్వవచ్చు; పదిమంది ఒక మనిషిని ముగిమోటవేస్తే, ముట్టడిస్తే అతను ఏమిచెయ్యగలడు? ఇవ్వలేడు, ఇవ్వకుంటే వూరుకోరు. కొందరికి కళ్లనీళ్లు వస్తున్నాయంటే నమ్మండి! దేశరక్షణనిధికి ఈ విధమైన నిర్బంధపు వసూళ్లు మంచిదికాదని మా అభిప్రాయం సంతోషంగా, స్వచ్ఛందంగా ఇచ్చేది పైసా అయినా, అదే పదివేల విలువగలది. రక్షణనిధి కాబట్టి, ప్రతిఒక్కరు శక్త్యానుసారం ఇచ్చితీరవలసిందికాబట్టి ఏమీ అనలేము, అనకూడదుకాని; ఇంకొకటైతే రాబందుల్లా పీక్కుతింటున్నారనవలసివస్తుంది.

నెల్లూరు జిల్లాకు తలకొక రూపాయి వసూలు చేయాలనేది లక్ష్యమట. అంటే 20 లక్షల రూపాయలు వసూలుకావాలన్నమాట. దీనికోసం తంటాలు పడుతున్నారు. ప్రభుత్వశాఖలన్నీ దస్త్రాలన్నీ కట్టిపెట్టి, ఈ పనిలోనే మునిగి తేలుతున్నాయి. ఇప్పటికి 6 లక్షలు వసూలైందట; రేపు రిపబ్లిక్‌డే నాటికి ఇంకో 4 లక్షలు వసూలు కావచ్చునని ఆశిస్తున్నారు. పదిలక్షలు వసూలైనా, ఇంకో పదిలక్షలు కావలసివుంటుంది. అది మహా యజ్ఞంగా వుండబోతుంది!

### పెద్ద మొత్తాలు

దేశరక్షణ నిధికి వసూలైన పెద్ద మొత్తాలు-

| | |
|---|---|
| తిక్కవరపు రామరెడ్డి | 10,000 |
| గుమ్మపాటి పద్మనాభరెడ్డి | 10,000 |
| నన్నపరెడ్డి కృష్ణారెడ్డి | 10,000 |
| ఆర్. ఎల్. రెడ్డి ట్రస్ట్ | 5,000 |
| ఆర్. కె. దాదిబీన్ | 5,000 |
| కూకటి కోదండరామరెడ్డి | 6,500 |
| వేణుగోపాలస్వామి దేవస్థానం | 10,000 |

పోలీస్ విరాళాలు-

| | |
|---|---|
| ఎస్. పి. ద్వారా | 4453-24 |
| కలెక్టరాఫీసు సిబ్బంది | 1192-00 |
| జి. ప. సిబ్బంది | 1116-00 |

### వ్యక్తులు

వ్యక్తులు, సంస్థలనుండి కలెక్టరుగారి కందిన విరాళాలు-

| | |
|---|---|
| పి. జయరామరెడ్డి, అల్లూరు- | 500 |
| అడపాల సుబ్బారెడ్డి, పార్లపల్లి- | 500 |
| శారదామహిళామండలి, వెంకటగిరి- | 300-48 |
| ఆర్. ప్రభాకరరెడ్డి, కోవూరు- | 116 |
| శ్రీ రసికరంజనిసభ, నెల్లూరు- | 116 |

డి. ఐ. జి. ద్వారా

| | |
|---|---|
| ఏ. ఐ. ఎస్. సి. ఎ. వారు | 101, |
| పి. రంగయ్యగుప్త, నెల్లూరు- | 100. |

### స్కూళ్లు, కాలేజీలు

విడవలూరు కళాశాల విద్యార్థులు రూ 938-55, అధ్యాపకులు-సిబ్బంది రూ 421- మొత్తం రూ 1359-55 లు రక్షణ నిధికి సమర్పించారు.

జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయోద్యోగులు రు.121-50 లు ఇచ్చారు. ఇందులో ఇంచార్జి డి. ఇ. ఓ. గా వుండిన శ్రీ పెంచలయ్య 25, గజిటెడ్ ఇన్‌స్పెక్టర్ల రమేష్ 25, శ్రీమతి వెంకమ్మ 20 రూపాయలు కూడా చేరివున్నాయి.

వి. ఆర్. హైస్కూల్ హెడ్మాస్టరు శ్రీ బి గోవిందయ్య పిల్లలనుండి,సిబ్బందినుండి రు.1001 వసూలుచేసి,18న చిన్నసభజరిపి తమ కమిటీ కోశాధికారి శ్రీ పి వి. రమణారెడ్డి సాన్నిధ్యంలో, ఇంచార్జి డి. ఇ. ఓ. శ్రీమతి వెంకమ్మకు అందజేశారు.

గూడూరు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వి సుబ్రహ్మణ్యం రక్షణనిధి సేకరణలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లుంది. ఇంతకుముందు రూ2276-35లు రొక్కము, ఒక బంగారు వుంగరము వసూలు చేసి పంపారు. ఇప్పుడు ప్రిన్సిపాల్, తదితర సిబ్బంది ఒక్కరోజు వేతనంగా రూ 842 లు పంపారు.

కందుకూరు టి. వ రా హైస్కూలు సిబ్బంది ఒక్కరోజు వేతనంగా 427-55లు ఇచ్చింది. కందుకూరు కాలేజి రూ 720 లు సమర్పించింది.

నెల్లూరు శ్రీ కస్తూరిదేవి విద్యాలయం ఉపాధ్యాయినులు తమ వేతనంనుండి రూ 331-30 లు సమర్పించారు.

### నిర్మల రూ 1700 లు

నిర్మల పక్కపొడి యజమాని శ్రీ బండి కొండారెడ్డి రక్షణనిధికి రూ 1702 లు సమర్పించారు. చెప్పిన ప్రకారం డిసెంబరు 16 నుండి జనవరి 1 వరకు అయిన అమ్మకంలో 2½ శాతం వంతున కూడిన మొత్తం ఇది. ప్రతివ్యాపారీ కొండారెడ్డిగారివలె చేసి వుంటే ఎంత బాగుండేది!

### గూడూరు మహిళలు

కలెక్టరు శ్రీ వీరరాఘవన్ సతీమణి శ్రీమతి గిరిజ, ఎస్ పి. శ్రీ శ్రీకాంతరెడ్డి ధర్మపత్ని శ్రీమతి రత్న, గూడూరు సబ్ కలెక్టరు శ్రీ రామకృష్ణయ్య భార్య శ్రీమతి మణి, నెల్లూరు మహిళామండలి కార్యదర్శిని శ్రీమతి శాస్త్రిగారలు 18 తేది గూడూరులో ఇల్లిల్లు తిరిగి మహిళల నుండి రూ 3433 లు వసూలుచేశారు

గూడూరు సబ్‌కలెక్టరు ఆఫీసు సిబ్బంది ఒక్కరోజు వేతనంగా రూ 155-50 లు రక్షణనిధి కిచ్చారు.

### సుదర్శనమ్మ క్లబ్బు

నెల్లూరు సుదర్శనమ్మ మహిళా క్లబ్బువాళ్లు 20 తేది రక్షణనిధికి లీలామహల్‌లో 'భార్య బిడ్డలు' మ్యాటినీ తీసుకున్నారు. పదులు, వందల టిక్కెట్లు పట్టుకొని పట్టణాలలో తిరిగి అమ్మినట్లున్నారు. ఇటువంటి క్లబ్బులు, సంఘాలు తమ సభ్యుల నుండి వసూలు చేయాలి కాని, వీళ్ళు ప్రజల మీదపడితే ఎట్లా?

### పంచాయితీ సమితులు

కోవూరు సమితి బి. డి. ఓ. శ్రీ టి. వి. శేషయ్య ఆదర్శమైన పనిచేశారు. సమితి సిబ్బంది జనవరి 1 తేది పండ్లు పూలతో

—తరువాయి 10 పేజీలో

## నెఫ్జా

(8 వ పేజీతరువాయి)

రాలేదని చాలా నిరుత్సాహం కలిగింది. ఎందుకంటే నేనూ, మద్రాసునుండి సినీ రచయిత నవలాకర్త పాలగుమ్మి పద్మరాజు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించవలసి వచ్చింది కాబట్టి మరీ బాధ కలిగింది. నాటకాల్లో ఉత్తమ ప్రదర్శనకు, ద్వితీయ ప్రదర్శనకు బహుమతుల నివ్వనే వరి మాకే బాధ కలిగింది. పోటీకు వచ్చే స్టాండర్డ్ లోపించింది. అయినా ఎవరికో ఒకరికి బహుమతులివ్వాలి కాబట్టి ఉన్నవాటిలోనే మంచిని ఏరాల్సివచ్చింది.

నాటికలు ఫరవాలేదు. నాలుగైదు మంచి ప్రదర్శనలే వచ్చాయి. మంచి నటీనటులూ వచ్చారు.

ఈ సందర్భంలో ఒక్క విషయాన్ని చెప్పుకోవాలి. మంచి ప్రదర్శనలు పోటీలకు ఎందుకు రావటంలేదూ అని? ముఖ్య కారణం ఊరూరా పరిషత్తులు ఎక్కువై పోవటం. రెండోది సమాజాల వారికి పరిషత్ కార్యకర్తలపైనా, వారు నియమించే న్యాయనిర్ణేతలమీద నమ్మకం లేకపోవటం. నేను యిప్పటికి అనేక పరిషత్‌లకు న్యాయనిర్ణేతగా వెళ్ళాను. ప్రతిచోటా ఇదే కంప్లెయింట్ వచ్చింది. ఈ నమ్మకాన్ని సమాజాలవారికి పరిషత్ కార్యకర్తలు కలిగిస్తే మంచి నాటకాలు పోటీకి వస్తాయి.

## చిత్రజగత్

(8 వ పేజీతరువాయి)

పోలేదు వచ్చేనెల తన "సంబరాల రాంబాబు" చిత్రాన్ని పదిసెట్లలో విడుదలచేసి, దాదాపు లక్ష రూపాయల విరాళాన్ని ఇస్తానని మొక్కిమల్ల చలం అన్నారు.

నిర్మాతగానూ నిజజీవితంలో ఈ మాత్రం త్యాగాన్ని చేశంకోసం చేస్తున్నందుకు అభినందించాలి.

అతని అడుగుజాడల్లో బడా ప్రొడ్యూసర్లు, నటీనటులు నడవటం ఉచితంకూడా.

### బంగ్లాదేశ్ రీల్

'బుల్లెమ్మ - బుల్లోడు' చిత్రంలో బంగ్లాదేశ్ విముక్తిని గురించి ఒక నృత్య ప్రదర్శన వుంది. దాశరధిరాసిన ఆపాట, బాణీ కూడా బాగుంది. పిక్చరైజేషన్ బాగుంది. ముజిబుర్ రహమాన్, నెహ్రూ, లాల్‌బహదూర్, ఇందిరాగాంధీ కనిపిస్తారు అందులో.

దీనిని ఈమధ్య ముఖ్యమంత్రి, సమాచారమంత్రి వాసుదేవరావుగారికి, అరీలును మాత్రం మూడు కాపీలు ప్రభుత్వానికి ఇవ్వవలసిందని, దానికిగాను ప్రభుత్వం యాభైవేల రూపాయల నిస్తుందని అన్నారు. ఈ రీల్సును ఆంధ్రప్రదేశ్ మారుమూలల్లో కూడా ప్రదర్శించే ఏర్పాట్లు చేస్తామని అన్నారట.

అందుకే చలం అదృష్టవంతుడన్నాను.

## కోటసమితిలో మంత్రి పద్మమ్మ



7 తేది కోటసమితిలోని అందలమాల మెటల్‌రోడ్డుకు ప్రారంభోత్సవం జరుపుతున్న మంత్రి శ్రీమతి పద్మాభాస్కరరెడ్డి. సమితి ప్రెసిడెంటు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డికూడా చిత్రంలో వున్నారు.

## ఫలితాలు

నాటకాలు :

రేపల్లె రసాలయ వారి 'రంగులు-రేఖలు'కు ప్రథమ బహుమతి వచ్చింది. అందులో లింగం ఉత్తమనటుడు, ఉత్తమ దర్శకుడు; కుమారి ఉమ ఉత్తమ నటి; రచయిత ముత్తరాజు సుబ్బారావు ఉత్తమ రచయితగా బహుమతులుపొందారు. ద్వితీయ బహుమతి గుంతకల్లు శారదా నాటక కళా సమితి వారి 'నిర్మల'కు; అందులో యస్. కె. షరీఫుద్దీన్ ద్వితీయ నటుడుగా, కుమారి సాయిలీల ద్వితీయ నటిగా ఎన్నికయ్యారు. చిట్టగుంట రైల్వే ఇన్‌స్టిట్యూట్ వారి 'నిరపరాధి'లో కె. టి రెడ్డి ఉత్తమ హాస్య నటుడుగా, ఇ. చండీశ్వరలింగం ఉత్తమ విలన్‌గా ఎన్నికయ్యారు.

నాటికలు :

ఉత్తమ ప్రదర్శన – ఒంగోలు వంశీ నాటక సమాజం 'ఊబి'. అందులోని ఎ. హనుమంతరావు ఉత్తమ హాస్యనటుడు, టి ప్రభాకర్ ఉత్తమ విలన్, సి హెచ్. గురుమూర్తి ఉత్తమ దర్శకుడు. ద్వితీయ బహుమతి గుంతకల్లు శారదా కళాసమితి 'దీపం పురుగులు'. నెల్లూరు విజేత ఆర్ట్స్ 'ఛాయ' లో ప్రకాశరాయల్ ఉత్తమ నటుడు; అవనిగడ్డ నవరస సమాఖ్య 'గులకరాళ్ళు-గులాబిముళ్ళు'లో యస్. దామోదర్ ద్వితీయ నటుడు; రేపల్లె రసాలయ 'కిన్నెర'లో కుమారి ఉమ ఉత్తమనటి; 'ఛాయ'లో కుమారి జయ నిర్మల ద్వితీయ నటి.

# పంచాంగం

### మాఘమాసము

జనవరి 17 తేది మొదలు ఫిబ్రవరి 15 తేది వరకు మాఘమాసము.

### వృష్ట్యర్ఘ్యరిష్టం

ఈ మాఘమాస పూర్ణిమ ప్రాంతమున ఖండవృష్టి, మేఘచలనం. బహుళము నుండి చలితగ్గి యెండ ప్రారంభం, ధాన్యములు ధరనిలకడ, రససికనవరికరములు గిరాకి, సర్వత్రా క్రూర కలహాకల్లోల భీతి వార్తాందోళన.

### విపత్కరం

ఫిబ్రవరి 15 మాఘాంత్య అమావాస్య అల్పం ఫాల్గుణ శుద్ధ పాడ్యమి అధికం-ఇట్లు ప్రపంచ దేశపరిస్థితులు, విపత్కర, సందిగ్ధావస్థ. ఘోర క్రూర విషాదం.

### జనవరితిథులు

| | | | |
|---|---|---|---|
| 22 శని | షష్టి | ఉ. 7-57 | గం.వ |
| ,, | సప్తమి తె.5-29 | గం.వ. | రథసప్తమి |
| 23 ఆది | అష్టమి | రా. 2-55 | ,, |
| 24 సోమ | నవమి | రా. 12-20 | ,, |
| 25 మంగళ | దశమి | రా. 10-07 | ,, |
| 26 బుధ | ఏకాదశి | రా. 8-04 | ,, |
| | భీష్మ ఏకాదశి | | |
| 27 గురు | ద్వాదశి | రా. 6-23 | ,, |
| 28 శుక్ర | త్రయోదశి | సా. 5-27 | ,, |

—నిమ్మగడ్డవెంకటేశ్వరశాస్త్రి.





# క్రిష్ణ అభ్రిక కల్పం

చక్కెరవ్యాధి అను మధుమేహం (DIABETES)

కాలమహిమవల్ల చాలామంది మధుమేహవ్యాధివల్ల బాధపడుచున్నారు. అట్టివారికి దీనికిమించిన ఔషధంలేదు. క్రిష్ణ అభ్రిక కల్పం అని మూత్రకోశ జబ్బులను గ్యారంటీగా నయముగావించును. తిరుగు జబ్బు రాబోదు. నా 40 సంవత్సరముల అనుభవంవల్ల అనేకమందికివాడి నేటివరకు వారలు తీపువస్తువులు వాడుచు నెమ్మదిగ యుంటున్నారు. పదిరోజులమందు వెల: రూ 35-00 లు.

కవిరాజ్

డా॥ సి. ఆర్. రాజమన్నార్,

హనుమాన్ మెడికల్‌హాలు,

(పోలీసుస్టేషన్ సమీపము),

నవాబుపేట - నెల్లూరు-2



## వెంకటగిరి డి॥ ము॥ కోర్టులో

E. P. 21 of 71 O. S. 35 of 69

శ్రీమేతుల శేషాద్రి —డి. హో.

కాశి మునస్వామి —జె. డి.

నెల్లూరుజిల్లా, వెంకటగిరితాలూకాలో చేరిన ధర్మాపురం గ్రామంలో జె. డి. కి హక్కు అనుభవముగల మాగాణి భూమి నిపై కోర్టులో 14 2-72 తేది పగలు 10½ గంటలకు బహిరంగముగా వేలం వేయబడును పాడదలచినవారు పాడుకొనవచ్చును.

పట్టా నె 10 రు దాఖలా సర్వే నె 33/3 రు యం 0 84 సెంట్లు సర్వే నె 30/3 రు యం 0-63 ట్లు కల్లు య 1-47 ట్లు భూమికి చత్రగదిశన ఆయమాం భూమికి హద్దులు: [తూ] మేకల మునస్వామి పావమ్మ భూములు [ద] గ్రామ వాని భూమి [ప] పుత్రాదు రత్నం, దాకల మునెమ్మ భూమి [ఉ] చెంచి మాపూరయ్య భూమి యీ హద్దులలో య 0-97 ట్లు మాత్రం. వాది విలువ రూ 1800, అటినా విలువ రూ 3000 లు.

—కె. యల్. నారాయణరావు,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

## ఊటుకూరు గ్రామపంచాయతీ కార్యాలయము

## టెండరు నోటీసు

ఆర్. ఓసి. నెం. 18/72
తేది 19-1-72.

ఇందుమూలమున యావన్మందికి యీ దిగువ సంతకముచేసినవారు తెలియజేయునదేమనగా 1-2-72 తేది సాయంత్రం 4 గంటలవరకు ఈ క్రిందిపనులను చేయుటకు సీలువేసిన టెండర్లు కార్యనిర్వాహణాధికారిచేగాని లేక అనుమతింపబడినవారిచేగాని స్వీకరించబడును. గడువు దాటివచ్చిన టెండర్లను స్వీకరించబడవు. మిగత వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయువేళలందు అడిగి తెలుసుకొనవచ్చును. కంట్రాక్టు లంసం.

1. ఊటుకూరు గ్రామములో విధులకు మట్టి తోలి లెవల్‌చేయుట: ఎస్టిమేటు: రూ. 2400, ధరావతు: రూ. 120 లు.

2. ఊటుకూరు కంచరపాలెం హరిజనవాడయందు 4'-0" వెడల్పుకు ఆర్. సి. సి. వరండావిని కట్టుట: ఎస్టిమేటు: రూ. 950, ధరావతు: రూ. 47-50 లు.

కె. రామిరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
ఊటుకూరు గ్రామపంచాయతీ,
కోవూరు తాలూకా.

## రక్షణనిధి వసూళ్లు

(9వ పేజీకొరవ)

ప్రెసిడెంటును, బి. డి. ఓ. ను చూడడం రివాజు చేసయ్యాగారు ఆ పాడు పద్ధతికి స్వస్తిచెప్పారు పూలహారాలు వేసుకోవలసిన వాళ్ళు మనంకాదు, విజయాన్ని సాధించిన జవాను సైనికులని భావించి; రక్షణనిధికి తాను అదనంగా రూ 116 లు ఇచ్చి; సిబ్బందికూడా అర్పించారు. 5 తేది మంత్రిగారి రామస్వామికి సమర్పించబడిన రూ 3500 ల మొత్తంలో సమితి అధ్యక్షుడు శ్రీ వెంకటరామరెడ్డి వేతనం రూ 200, బి. డి. ఓ. శేషయ్యవిరాళం రూ.116, సూపర్‌వైజర్ గురవయ్య రూ 100, శిశు సంక్షేమశాఖాధికారిణి విక్టోరియా రు.50, పశువుల డాక్టర్లు శ్రీ సీతాపతిరావు, కె సి మస్తానారెడ్డి గారలు చెరి 50, బి. ఎల్. డబ్ల్యు. సంజీవరావు రూ 25-లు చేరివున్నాయి. సిబ్బందిలో తక్కినవారు? బి. డి. ఓ. తీసుకున్న ఈ చొరవ అభినందనీయం.

పొదలకూరు సమితి సిబ్బంది ఒక్కరోజు వేతనం రూ 502, సభ్యుల అలవెన్సు రూ 338 లు, మొత్తం రూ 840 లు రక్షణనిధికి ఇచ్చారు. సమితిలో ఇప్పటికి రూ 7100 లు వసూలు చేశారట రమణారెడ్డి-రఘురాంల ప్రశంసనీయమైన కృషి ఫలితం ఇది.

వెంకటాచలం సమితి 13 తేది శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డి అధ్యక్షతన సమావేశమై రక్షణనిధి వసూళ్ళనుగూర్చి చర్చించిందట. సమితి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇప్పటివరకు రూ 3100 లు ఇచ్చివున్నారు.

### గూడూరు గ్రామాధికారులు

గూడూరు గ్రామాధికార్ల సంఘం రక్షణనిధికి రూ 1116 లు సమర్పించింది. ఇంకే తాలూకా సంఘము చూపలేని ఔదార్యాన్ని ప్రదర్శించినందుకు అధ్యక్షుడు శ్రీ టి. జనార్దనరెడ్డిని ప్రశంసిస్తున్నాము.

### రమణారెడ్డి ఆదర్శం

మనమంతా యుద్ధం అయిపోయిన తర్వాత రక్షణనిధి పాటపైన పాడుతుంటే, శ్రీ గుండాల రమణారెడ్డి డిసెంబరు మొదట్లోనే వంటాలు సరిహద్దులో 8 మంది శత్రువులను చంపి, తాను ప్రాణత్యాగం చేసిన సరిహద్దు దళనాయకం హెడ్‌కానిస్టేబిల్ మొహిందర్ సింగ్ భార్యకూ రూ 500 లు డబ్బు, 3 చీరలు, ఒకశాల్వ పంపుతూ; ప్రధానికి ఒకజాబుకూడా వ్రాశాడు రమణారెడ్డిగారు ఎప్పుడూ ఇటువంటి విషయాల్లో ఉదారంగా వుంటారు.

### రక్షణనిధి: రైతుల వైఖరి- ఒక విమర్శ

బుచ్చిరెడ్డిపాళెం నుండి శ్రీ ఇప్పగుంట వెంకటకృష్ణారెడ్డి రక్షణనిధి వసూళ్లలో తన అనుభవాలను గూర్చి ఆరాటంగా వ్రాశాడు. సమితి ప్రెసిడెంటు బాలయ్య రక్షణనిధి సేకరణకు పూనుకున్నాడట; రెండులక్షలు వసూలు చెయ్యాలనేది ఆయన లక్ష్యమట. అన్నారెడ్డిపాళెంలో రైతులందర్నీ సమావేశపరచి అర్థిస్తే పెద్ద పెద్ద వాళ్ళుకూడా పదులు ఇరవైల్కు మొగమోటంగా విధిలేక ఇచ్చినట్లు వాగ్దానాలు చేశారట. ఒకాయనైతే ఏదో టీచరు ట్రాన్సుఫర్ విషయం చెప్పొచ్చాడట. ఇటువంటివాళ్లను పాకిస్తాన్ సరిహద్దులకు తరలిస్తే బాగుండుననిపించింది అని ఎంతో ఆవేదనతో అంటున్నాడు వెంకటకృష్ణారెడ్డి. నిజమే! తమ శ్రేయస్సుకూడా తాము కాపాడుకోలేని పచ్చుకట్ల మన రైతాంగం. ఇక దేశ రక్షణవాళ్ళకేమి పడుతుంది!

### బుచ్చి రూరల్ బ్యాంకు

బుచ్చి కోఆపరేటివ్ రూరల్ బ్యాంకి రూ 1000 లు ఇచ్చింది. డైరెక్టర్లు రూ 116 లు, సిబ్బంది ఒకరోజు వేతనము- కావలి సహకారసంఘాల డిప్టీ రిజిస్ట్రార్ ఆర్. లక్ష్మణరెడ్డిద్వారా అందించారట.

### నెల్లూరు బిల్డింగ్ సొసైటి

నెల్లూరు కోఆపరేటివ్ హౌసుబిల్డింగ్ సొసైటీ రక్షణనిధికి 5 వేలు ఇచ్చింది. మనమైన మొత్తం ఇది. అభినందనలు.

### వెంకటగిరి యువకులు

వెంకటగిరి యంగ్‌మెన్స్ అసోసియేషన్ వాళ్ళు చందాలద్వారా రక్షణనిధికి రూ 801 లు వసూలుచేసారు.

### మైకా కార్మికులు

తూముకూరు సాయిబాబా మైకా కార్మికులు తమ కూలీనుంచి రక్షణనిధికి స్వచ్ఛందంగా రూ 212 లు సమర్పించారట. ఇదికాక గ్రామస్తులు రూ 719-25లు ఇచ్చారట. ఈ గ్రామంలో మొత్తం రూ 931-25 లు వసూలైనదన్న మాట. దీన్ని రాపూరు తాసిల్దారుకు అందజేసినట్లు శ్రీ టి. వెంకటయ్య తెలుపుతున్నారు.

### స్టాటిస్టికల్ ఆఫీసు

నెల్లూరు స్టాటిస్టికల్ ఆఫీసు సిబ్బంది తమ వేతనంలో 10 శాతం, అంటే రూ 492 లు రక్షణనిధికి ఇచ్చారు. జవాన్లు కూడా 5 శాతం ఇచ్చారట. ప్రభుత్వోద్యోగులెవ్వరూ 10 శాతం ఇవ్వలేదు.

—

## జనవాణి

(2 వ పేజీకొరవ)

స్మృతిని శాశ్వతంచేసే యే సత్కార్యమైనా చేయవచ్చు.

గుడ్లూరు —సూరపరాజు కోటయ్య
కార్యదర్శి, విజ్ఞానప్రగతి గ్రంథాలయం

▲

## కావలి పోస్టాఫీసు అబంధర

నేను 22-12-71 న కావలిలోని ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసు, డిప్టీ చీఫ్ అకౌంటెంట్ పేర అక్టోబరు కరెంటు బిల్లు రు 5-25 లు మనియార్డరు చేశాను. కాని డబ్బు కట్టలేదని జనవరి 1 తేది మాయింటి ఫ్యూజ్ తీసివేయడానికి ఎలక్ట్రిసిటీశాఖవారు వచ్చారు. డబ్బు కట్టామని, యం.ఓ. రసీదు కూడా చూపించామని చెప్పాను. మళ్లీ ఎలక్ట్రిసిటీ వాళ్ళు 3 తేది వచ్చి, నేనుపంపిన యం ఓ. చేరలేదని చెప్పి డిస్కనెక్ట్ చేసి వెళ్లారు నేను వెంటనే ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసుకు వెళ్ళి విచారిస్తే యం. ఓ. చేరలేదని తెలిసింది. జుల్మానా రూ 5 లు, రెండు నెలల కరెంటుబిల్లు కట్టి, లింకు తెచ్చుకున్నాను. 12 తేదీ యం. ఓ. నాకు తిరిగివచ్చింది. 3 తేది డబ్బు కట్టినందున ఎలక్ట్రిసిటీవారు వాపస్ పంపారు. ఆ యం. ఓ కావలి పోస్టాఫీసునుండి ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసుకు 7 తేది చేరింది. అంటే స్థానికంగా చేసిన యం. ఓ. చేరడానికి 17 రోజులు పట్టింది తిరిగి నాకు చేరడానికి 5 రోజులు పట్టింది. నేనుచేసిన యం. ఓ నెం. 388-1 22-12-71. పోస్టల్ శాఖ అబంధర, అలక్ష్యంవల్ల యెంత యిబ్బంది పడవలసి వచ్చిందో చూడండి.

కావలి —పి. శ్రీరాములు

—

## భట్టుమూర్తి

(2 వ పేజీకొరవ)

రిథమ్ యేర్పడుతుంది. నన్నయలోనూ ధారాశుద్ధివుంది; కాని భట్టుమూర్తి లాంటి ధారాశుద్ధి కాదది. లయను అనుసరించడు నన్నయ. ధారను maintain చేయడంలోనే భట్టుమూర్తి సంగీత కళాభిజ్ఞత వున్నది. అతని కవిత్వానికి జీవధర్మమైన లయను యింకొక్కరు అనుసరించలేదు. అదే అతని పద్య రచనలోని విశిష్టత. స్వాతంత్ర్యానికి అవకాశమున్న గీతము, ఆటవెలది, సీసాలనే యెన్నుకొని లయను అనుసరించాడు. వాగ్గేయకారుడు యే విధమైన శైలిని నడుపుతాడో ఆ విధమైన ధారాశుద్ధి భట్టుమూర్తిది; సామాన్యంగా తెలుగులో మనం అలవాటు పడినటువంటిది కాదు. వాగ్గేయకారుడు మొట్టమొదట స్వరం కూర్చుకొంటాడు; తర్వాత సాహిత్య పరికల్పన చేస్తాడు భట్టుమూర్తికూడా వ్రాయదల్చుకొన్న పద్యానికి ముందుగా స్వరం కట్టుకొంటాడు. అసదృశమైన పాండిత్యం కలవాడు గనుక స్వర కట్టుకు అనుకూలంగా సాహిత్య ధర్మం చెడకుండా రచన సాగిస్తాడు''-అన్నారు పుట్టపర్తి. త్యాగరాజ కీర్తనలు, అన్నమయ్య, క్షేత్రయ్య పదాలు పాడి భట్టుమూర్తి పద్యాలతో పోల్చిచూపారు.

తర్వాత తిరుపతి యస్. వి. సంగీత కళాశాల వైణికాచార్యుడు శ్రీ తంజావూరు వి. లక్ష్మణ పిళ్ల వీణ, శ్రీ సోమయాజులు ఫిడేలు కచేరి చేశారు. భట్టుమూర్తి సంగీత కళా రహస్యమెరిగిన గనుక కేవలం సాహిత్య సభే కాకుండా వైణిక సభకూడా యేర్పరచడం సముచితంగావుంది. కచేరి అద్భుతంగావుంది.

వర్తమాన సమాజం సాహిత్యసభల్లో భట్టుమూర్తి జయంతి చెప్పుకోదగిన స్థాయిలో - సాహిత్య సంగీతాభిమానులకు వీనుల విందు చేసింది.

—


## జమీన్‌రైతు

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు. 15-00 |
| 6 మాసములకు | రు. 8-00 |
| విడిప్రతి | రు. 0-30 |



# సంతోషకరమయిన శుభవార్త!

త్వరలో ప్రారంభతేదీకై నిరీక్షించండి

# పూర్ణా లాడ్జి

నెల్లూరు.

పుష్టికరమైన శాఖాహార భోజనవసతులు గలవు. మంచి గాలివచ్చు పరిశుభ్రమయిన గదులు, అటాచ్‌డ్ బాత్ రూములు, ఏర్ కండిషన్డు రూములు, ఏర్ కండిషన్డు డైనింగుహాలు, డిన్నరుపార్టీలు, టీపార్టీలకు వసతులుగల హోటలు. సమావేశములకు, వివాహాదులకు వుపయోగించగల మేడపై ఆరుబయలు ప్రదేశము ప్రత్యేకత. కారు పార్కింగు వసతులు గలిగియున్నది. ఒక్కచోటనే అన్నిరకములయిన ఆధునిక సౌకర్యములు పొందుపరచబడిన వసతిగృహము. అన్నిటికిమించి "పూర్ణా" వారి విధేయతతోకూడిన ఆదరణపూర్వక సర్వీసు. కనకమహల్ దగ్గరగా, ఇతర సినిమాహాల్సుకు, ట్రంకురోడ్డు షాపింగు సెంటర్సుకు అందుబాటులో పాత నేషనల్ లాడ్జి ప్రదేశములో వెలసియున్నది. ఒకసారి విచ్చేయండి. తమ సంతృప్తి వెల్లడించండి.


Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)